ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



విజయనగరం

జిల్లా వార్తలు


బుధవారం 10 జూలై 2024

12న జడ్పీ సర్వ సభ్య సమావేశం

విజయనగరం(ఆంధ్రజ్యోతి), జూలై 9: జడ్పీ సర్వసభ్య సమావేశం ఈనెల 12న నిర్వహించనున్నట్లు ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎల్‌ఎస్‌వీ శ్రీధర్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10.30 గంటలకు నిర్వహించే ఆ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు. ఇదిలా ఉండగా సాధారణ ఎన్నికల తరువాత జరుగుతున్న జడ్పీ సర్వ సభ్య సమావేశం ప్రాధాన్యతను సంతరించుకోనుంది. జడ్పీలో జడ్పీటీసీలు, ఎంపీపీలు అంతా వైసీపీ వారు కాగా ఎమ్మెల్యేలంతా ఎన్డీఏ కూటమి వారు కావడం గమనించాల్సిన అంశం.

అత్యాధునికంగా ఎయిర్‌పోర్టు

- 2026 మార్చికల్లా పనులు పూర్తి చేస్తాం
- విమానాశ్రయం ద్వారా 6 లక్షల మందికి ఉపాధి
- ఏడాదికి 50 లక్షల మంది ప్రయాణం
- కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు



గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు మ్యాప్‌ను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

విజయనగరం (ఆంధ్రజ్యోతి)/ భోగాపురం, జూలై 9: దేశంలోనే అత్యంత సౌకర్యాలతో భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మిస్తామని, 2026 డిసెంబరు నాటికి శతశాతం పూర్తి చేస్తామని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. భోగాపురం మండలంలో నిర్మాణంలో ఉన్న అంతర్జాతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాన్ని ఆయన ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు లోకం నాగమాధవి, పూసపాటి అదితి గజపతిరాజు, కలెక్టర్ అంబేడ్కర్, జేసీ కార్తీక్, జీఎంఆర్ సంస్థ ప్రతినిధులతో కలిసి మంగళవారం పరిశీలించారు. విమానాశ్రయ భూ సేకరణ అంశాలపై ఆయనకు కలెక్టర్ వివరించారు. జాతీయ రహదారితో విమానాశ్రయ అనుసంధాన రహదారిని పరిశీలించారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ, జూన్ 9న పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి భోగాపురం ఎయిర్‌పోర్టును సందర్శించానని, ఉత్తరాంధ్ర అన్ని విధాలా అభివృద్ధి కావాలన్నా.. నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా ఈ ఎయిర్‌పోర్టు పూర్తికావాలన్నారు. విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక అనుబంధ పరిశ్రమలు వస్తాయని, తద్వారా 6 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. టీడీపీ హయాంలో 2015లో ఎయిర్‌పోర్టుకు అనుమతులు ఇచ్చారని, 2019 నాటికి టెండర్ ప్రక్రియ పూర్తి చేశామని, నిర్మాణ పనులు వైసీపీ ప్రభుత్వంలో నత్తనడకన సాగాయన్నారు. యావత్ ప్రపంచం భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టును చూసే విధంగా నిర్మిస్తామని చెప్పారు. 2026 డిసెంబరు నాటికి పూర్తి కావాలని అధికారులకు సూచించామని, కాని ఆరు నెలల ముందే పూర్తి కావచ్చునన్నారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే పరిష్కరిస్తామన్నారు.

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఎయిర్‌పోర్టు పనులను స్వయంగా పరిశీలించేందుకు ఈనెల 11న భోగాపురం ఎయిర్‌పోర్టుకు రానున్నట్టు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 1.30 గంటలకు అంతర్జాతీయ విమానాశ్రయం పనులపై సమీక్షిస్తారని చెప్పారు. విశాఖ ఎయిర్‌పోర్టులో ఏడాదికి 26 లక్షల మంది ప్రయాణిస్తున్నారని, గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తయితే తొలి ఏడాదిలోనే 50 లక్షల మంది ప్రయాణించనున్నారని తెలిపారు.

- ఉత్తరాంధ్ర వెనుకబాటును రూపుమాపేందుకు, వలసలు నివారించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇద్దరూ సంకల్పంతో వున్నారన్నారు.

- చంద్రబాబు ముందస్తు ఆలోచనలో భాగంగా శ్రీకాకుళం నుంచి విశాఖ వరకూ బీచ్‌రోడ్డుతో కనెక్టివిటీ చేస్తూ కోట్లాది రూపాయల వ్యయంతో ప్రయాణికుల సౌకర్యార్థం, కనెక్టవిటీ కారిడార్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్టు మంత్రి తెలిపారు.

- పౌర విమానయాన శాఖ మంత్రిగా తాను, ఎయిర్‌పోర్టు నిర్మాణ సంస్థ యాజమానిగా జీఎంఆర్ ఇద్దరం ఇదే ప్రాంతానికి చెందిన వారం కావడం మరింత కలిసివస్తుందన్నారు. కేంద్రమాజీ మంత్రి అశోక్ గజపతిరాజుతోనూ ఎయిర్‌పోర్టు నిర్మాణ విషయమై చర్చించామని, ఆయన సలహాలు తీసుకున్నామన్నారు.

- ఎయిర్‌పోర్టుకు ప్రభుత్వం సేకరించదలచిన 2700 ఎకరాల్లో 2200 ఎకరాలు కేటాయించామని, మిగిలిన 500 ఎకరాలు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయన్నారు. ఇక్కడపండే పంటలు, ఆక్వా ఉత్పత్తులు, గ్రానైట్ ఇతర ఖనిజాల రవాణాకు కార్గో సర్వీసులు తీసుకొస్తామని, ఏడాదికి 50 టన్నులు ఎగుమతి చేసేలా టెర్మినల్‌ను సిద్ధం చేస్తామన్నారు. విమానాశ్రయానికి అనుబంధంగా సుమారు 140 రకాల అనుబంధ పరిశ్రమలు ఏర్పాటయ్యే అవకాశం ఉందన్నారు. కేంద్రమంత్రి వెంట నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, కర్రోతు సత్యనారాయణ, కంది చంద్రశేఖర్, పి.రాజేష్‌వర్మ తదితరులు ఉన్నారు.


గుర్ల రిజర్వాయర్‌కు మంచి రోజులు

- ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం
- ఇటీవలే పనులను పరిశీలించిన అధికారులు
- రూ.20 కోట్లు అవసరమని ప్రాథమిక అంచనా
- పూర్తయితే 3,500 ఎకరాలకు ప్రయోజనం
- 20 ఏళ్లుగా పట్టించుకోని రాజన్నదొర
- మాజీ సీఎం జగన్ హామీ బుట్టదాఖలు


మెంటాడ, జూలై 9:

గుర్ల గెడ్డ మినీ రిజర్వాయర్‌కు త్వరలోనే మంచి రోజులు రానున్నాయి. దాదాపు 3,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీటి భాగ్యం కలగనుంది. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజుల వ్యవధిలోనే సంధ్యారాణి ఈ ప్రాజెక్టుపై దృష్టిసారించారు. ఆమె ఆదేశంతో ఇటీవల అధికారుల బృందం ప్రాజెక్టు స్థితిగతులను పరిశీలించింది. వారు నివేదిక ఇచ్చాక ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. మంత్రి స్పందనపై మెంటాడ, బొండపల్లి మండలాల్లోని సుమారు పదిహేను గ్రామాలకు చెందిన వెయ్యిమంది రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గుర్ల గెడ్డ మినీ రిజర్వాయర్ పనులకు 1998లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలోనే కీలక అడుగు పడింది. వందల మంది రైతుల సాగుకు ఉపయుక్తంగా ఉంటుందన్న ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం గుర్ల గెడ్డపై రిజర్వాయర్ నిర్మాణానికి పూనుకుంది. ప్రారంభంలో నిర్మాణ పనులు చురుగ్గానే సాగాయి. సుమారు రెండేళ్ల కాలంలో 60 శాతం పనులు పూర్తయ్యాయి. అంతలో ప్రభుత్వం మారడంతో రిజర్వాయర్ పనులకు గ్రహణం పట్టింది. కేవలం నాలుగైదు కోట్లు విడుదల చేసి ఉంటే అప్పట్లోనే పనులు సంపూర్ణమై 3,500 ఎకరాల ఆయకట్టు సస్యశ్యామలం అయ్యేది. నాటి పాలకులు చిన్నచూపు చూసిన ఫలితంగా అన్నదాతల ఆశలు అడియాసలయ్యాయి. అనంతర కాలంలో పీడిక రాజన్నదొర నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రతి ఎన్నికల సమయంలో ఈ రిజర్వాయర్‌ను తురుపుముక్కలా వాడుకున్నారు. కానీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే చందమైంది. ఇరవై ఏళ్లలో ఆయనకు రైతులు మొరపెట్టుకోని వేదిక లేదంటే అతిశయోక్తి కాదు. ఇదిగో అదిగో మాటలతో రెండు దశాబ్దాలు కాలగర్భంలో కలిసిపోయాయి. సుమారు మూడున్నరేళ్ల క్రితం వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాలను ఈ మండలం నుంచి ప్రారంభిం చిన నాటి ముఖ్యమంత్రి జగన్ కొద్దినెలల్లోనే రిజర్వాయర్‌ను పూర్తిచేయిస్తానని ప్రకటించారు. ఆ తర్వాత ఆ ఊసే లేదు. మళ్లీ రాజన్నదొరకు చెప్పుకుంటే డిప్యూటీ సీఎం హోదాలో ఉండి కూడా చేతులెత్తేశారు. మొత్తమ్మీద ఈ రిజర్వాయర్ పూర్తి ఒక కలగానే మిగిలిపోయింది. రైతన్నల గోడు బదిర శంఖారావం అయింది. కాగా నిన్నటి ఎన్నికల సమయంలో గుమ్మడి సంధ్యారాణి దృష్టికి రైతులు తీసుకెళ్లినపుడు అమె సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రిజర్వాయర్ పనుల పూర్తికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అమె మంత్రి హోదాలో సంబంధిత అధికారులను ఆదేశించారు.



రిజర్వాయర్ యంత్రాన్ని పరిశీలిస్తున్న ఇరిగేషన్ అధికారులు



రిజర్వాయర్ కాలువ ఇలా



ఖాళీగా రిజర్వాయర్ భూములు

రిజర్వాయర్‌ను పరిశీలించిన అధికారులు..

ఇరిగేషన్ ఉన్నతాధికారులు ఐదురోజుల క్రితం రిజర్వాయర్ పరిస్థితిని పరిశీలించారు. పనులు పూర్తికి సుమారు రూ.20 కోట్లు అవసరమవుతాయని ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. త్వరలో మరోసారి సందర్శించి తుది అంచనాలు రూపొందించి మంత్రి సంధ్యారాణికి నివేదిక అందజేయనున్నట్టు తెలిసింది. కాగా రిజర్వాయర్‌పై ఆశలు వదులుకున్న అన్నదాతల మోముల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. వర్షాధారమే దిక్కుగా దశాబ్దాల కాలంగా నెట్టుకొస్తున్న రైతన్నల జీవితాల్లో కొత్త కాంతులు విరజిల్లుతాయని ఈ మండల వాసులు భావిస్తున్నారు. మంత్రి సంధ్యారాణికి అన్నదా తలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అప్పటి టీడీపీ ప్రభుత్వంలో మంజూరైన గుర్ల మిని రిజర్వాయర్ మళ్లీ టీడీపీ ప్రభుత్వంలో జాతికి అంకితమయ్యే అవకాశలున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సూక్ష్మసేద్యం.. నిర్వీర్యం

- వైసీపీ హయాంలో ప్రోత్సాహం కరువు
- సబ్సిడీ భారీగా తగ్గించిన వైనం
- గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 90 శాతం వరకూ రాయితీ
- కూటమి ప్రభుత్వంపైనే రైతుల ఆశలు

- రాజాం మండలం బొద్దాం గ్రామానికి చెందిన రైతు బట్న అప్పలనాయుడు తనకున్న మెట్ట భూమి సాగుచేసుకునేందుకు సూక్ష్మ సేద్య పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నాడు. మొత్తం రూ.4.50 లక్షల పరికరాలు అందించిన వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.1.50 లక్షలు మాత్రమే రాయితీ ఇచ్చింది. మిగతా రూ.3 లక్షలు తానే పెట్టుకున్నట్టు అప్పలనాయుడు తెలిపారు. బొద్దాం గ్రామానికే చెందిన బాణాన ఈశ్వరరావుదీ అదే పరిస్థితి. రూ.4.50 లక్షల పరికరాలు అందించేందుకు ముందుగానే రూ.3 లక్షలు కట్టించుకున్నారు. 90 శాతం రాయితీ ఇస్తామన్నారని, కేవలం 25 శాతమే ఇచ్చారని ఈశ్వరరావు వాపోయాడు. టీడీపీ హయాంలో 90 శాతం రాయితీ అందించేవారని గుర్తుచేశాడు.

రాజాం, జూలై 9: ఐదేళ్ల వైసీపీ పాలనలో సూక్ష్మ సేద్యానికి పూర్తిగా ప్రోత్సాహం కరువైంది. పేరుకు సబ్సిడీ అని చెప్పి మొక్కుబడి రాయితీ ఇచ్చి రైతులను అప్పుల్లో ముంచింది. అన్ని విధాలా నష్టపోయిన రైతులు కూటమి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు. 2014-19 మధ్య అమలైన రాయితీ పథకాల కోసం ఎదురుచూస్తున్నారు.

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండేళ్ల పాటు సూక్ష్మ సేద్య పరికరాల సరఫరాను నిలిపివేసింది. మూడో ఏడాది నుంచి ప్రారంభించినా రాయితీలను పూర్తిగా ఎత్తివేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సూక్ష్మ సేద్యం పథకం ప్రారంభమైంది. అప్పటి సీఎం రాజశేఖర్‌రెడ్డి దీన్ని ప్రోత్సహించారు. తరువాత అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ఈ పథకానికి ఎంతో ప్రాధాన్యమిచ్చింది. రాయితీలు కొనసాగించింది. ఐదు ఎకరాల్లోపు పొలం ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీ.. ఇతర రైతులకు 90 శాతం రాయితీ ఇచ్చింది. ఐదెకరాల పైన భూమి ఉన్న రైతుకు సాగు పరికరాలపై 50 శాతం సబ్సిడీ ఇచ్చింది.

జిల్లాలో మెట్ట ప్రాంతం అధికం. ఆయిల్‌పామ్, కొబ్బరి, మామిడి, బొప్పాయి, జీడి, అరటి, కోకో, జామ తదితర పంటలను రైతులు సాగుచేస్తుంటారు. వీటికి అరుతడి అవసరం. మెట్ట ప్రాంతం కావడంతో భూగర్భ జలాలు కూడా అంతంతమాత్రం. ఈ నేపథ్యంలో బిందు సేద్యం ఎంతగానో ఉపయోగపడుతుంది. జిల్లాలో సుమారు 50 వేల ఎకరాల్లో కూరగాయలు, పండ్ల తోటల పెంపకానికి అనుకూలంగా ఉన్నట్లు వ్యవసాయ, ఉద్యాన శాఖలు గుర్తించాయి. పండ్ల తోటలు వేసేందుకు అనేక మంది రైతులు ముందుకు వస్తున్నా.. సాగునీరు విషయంలో వెనుకడుగు వేస్తున్నారు. అదే బిందు సేద్యం యూనిట్లు మంజూరైతే సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంది. కూటమి ప్రభుత్వం స్పందించి బిందు సేద్య పరికరాలు, యంత్రాలు అందించాలని రైతులు కోరుతున్నారు.

- జిల్లాలో తోటపల్లి, మడ్డువలసతో పాటు ఇతర సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి సాగునీటి సరఫరాను వైసీపీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిలిపివేస్తూ వచ్చింది. ఆధునికీకరణ పనుల నెపంతో సరఫరాను నిలివేస్తున్నట్టు ప్రకటించేవారు. రబీ సమయంలో రిజర్వాయర్లలో నీటి స్థిరీకరణ లేదనో.. మరమ్మతులనో నీటి సరఫరా నిలిపివేసేవారు. ఈ సమయంలో బిందు, సూక్ష్మ సేద్యం పరికరాలు ఉంటే ఎంతో ఉపయోగపడేవి.

పరికరాలు అందిస్తాం

సూక్ష్మసేద్యానికి సంబంధించి పరికరాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రభుత్వం ఈ పథకంలో సమూల మార్పులు తీసుకొచ్చే అవకాశం ఉంది. కొత్తగా రాయితీ విధానాన్ని ప్రకటించింది. అర్హులందరికీ పథకం వర్తింపజేస్తాం. త్వరలో మార్గదర్శకాలు ప్రకటించే అవకాశం ఉంది.

– కె.లక్ష్మీనారాయణ, ఏపీఎంఐపీ, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్, విజయనగరం



దంపతుల మృతి కేసులో ముగ్గురి సస్పెన్షన్

- ఏఈఈ, లైన్‌మన్, జేఎల్‌ఎంపై చర్యలు

మెంటాడ, జూలై 9: విద్యుదాఘాతంతో దంపతుల మృతి ఘటనను విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. ముగ్గురు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. మీసాలపేట గ్రామంలో ఈనెల 5వ తేదీ (శుక్రవారం)న విద్యుదాఘాతంతో కోరాడ ఈశ్వరరావు, ఆదిలక్ష్మి దంపతులు మృతి చెందిన విషయం విదితమే. దీనిపై శాఖాపరమైన విచారణ వేగవంతం చేశారు. ముగ్గురిని సస్పెండ్ చేశారు. ఏఈఈ తిరుపతిరావు, లైన్‌మేన్ సుదర్శన్, జూనియర్ లైన్‌మేన్ కాంతారావుపై వేటు వేశారు. విచారణ కొనసాగుతోందని గజపతినగరం ఏడీఈ శివకుమార్ మంగళవారం తెలిపారు. ఘటనలో ఇంకా ఎవరిదైనా నిర్లక్ష్యం ఉన్నట్టు తేలితే వారిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాగా మృతుల కుటుంబానికి శాఖాపరంగా ప్రకటించిన పది లక్షల రూపాయల పరిహారానికి సంబంధించి ఉన్నతాధికారులకు నివేదించామని, అటునుంచి ఉత్తర్వులు అందిన వెంటనే పరిహారం అందజేస్తామని శివకుమార్ తెలిపారు.

- ఈ ఘటనకు సంబంధించి మండల వ్యాప్తంగా ఉన్న విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది, సచివాలయాల్లో పని చేస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది కలిపి వ్యక్తిగతంగా, మానవతా దృక్పథంతో సాయం అందించాలని భావిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం.

మెసేజ్‌పై స్పందించిన మంత్రి

- రేషన్ కార్డులో పేరు చేర్చాలని బొబ్బిలి వాసి వినతి
- గంటన్నరలోనే జిల్లా అధికారి నుంచి ఫోన్ కాల్

బొబ్బిలి, జూలై 9: రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి అధికారయంత్రాంగాన్ని పరుగులు తీయిస్తూ పరిపాలనలో తనదైన శైలిని చూపిస్తున్న నాదెండ్ల మనోహర్, బొబ్బిలి వాసి పంపిన వాట్సాప్ మెసేజ్‌కు వెనువెంటనే స్పందిం చారు. గంటన్నరలోనే జిల్లా అధికారి నుంచి ఆయనకు ఫోన్ కాల్ వచ్చింది. వివరాల్లోకి వెళితే..

బొబ్బిలి పట్టణంలోని వైష్ణవవీధికి చెందిన ఆర్.రాజమోహన్ తన సమస్యపై మంత్రికి వాట్సాప్ మెసేజ్ పంపించారు. తన భార్య అరుణజ్యోతి పేరును రేషన్‌కార్డులో జతచేయాలని మూడు సంవత్సరాలుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇందుకోసం అరుణజ్యోతి తన కన్నవారింటి రేషన్‌కార్డులోని పేరును తొలగించుకున్నారని, అయినా తమ కార్డులో యాడ్ చేయడం లేదని ఆ మెసేజ్‌లో పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పరిష్కారం కాని ఈ సమస్యను ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంలోనైనా పరిష్కరించాలని మంత్రిని కోరారు. సోమవారం మధ్యాహ్నం 3.06 గంటలకు మంత్రి మనోహర్‌కు వాట్సాప్ మెసేజ్ వెళ్లగా ఆయన వెంటనే స్పందించి డీఎస్‌వోను ఆదేశించారు. సాయంత్రం 4.32 గంటలకు జిల్లా పౌరసరఫరాల అధికారి నుంచి ఫోన్ చేయించారు. నెలాఖరులోగా సమస్య పరిష్కారమవుతుందని డీఎస్‌ఓ ఫోన్ ద్వారా తెలియజేయడం చాలా సంతోషంగా ఉందని రాజమోహన్ అన్నారు. మూడేళ్లుగా పరిష్కారం కాని సమస్యకు మంత్రి వెంటనే స్పందించడం కూటమి ప్రభుత్వ పనితీరుకు మచ్చుతునక అని ఆయన అభివర్ణించారు.

కుష్ఠును పూర్తిగా నిర్మూలించండి

- 18 నుంచి ఇంటింటి సర్వే: కలెక్టర్ అంబేడ్కర్



మాట్లాడుతున్న కలెక్టర్ అంబేద్కర్

కలెక్టరేట్, జూలై 9: జిల్లాలో కుష్ఠువ్యాధిని పూర్తిగా నిర్మూలించాలని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నిర్దేశించారు. వ్యాధి వ్యాప్తికి కారణాలను గుర్తించి నివారించాలని సూచించారు. జాతీయ కుష్ఠు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకూ జిల్లాలో ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు చెప్పారు. తన చాంబర్‌లో మంగళవారం వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో కుష్ఠు వ్యాప్తి చెందడానికి వీల్లేదన్నారు. సంపూర్ణంగా నిర్మూలించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వ్యాధిని చాలా వరకూ అరికట్టవచ్చునని చెప్పారు. వ్యాధిని ముందుగానే గుర్తించవచ్చునని, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి వ్యాధి కారకాలు, చికిత్స, నివారణ చర్యలను వివరించాలని కోరారు. తొలుత మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పాఠశాలలో స్పర్శ లేని మచ్చలు, ఇతర లక్షణాలు ఎవరికైనా ఉంటే గుర్తించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి భాస్కరరావు, జిల్లా కుష్ఠు నియంత్రణాధికారి రాణి, జడ్పీ సీఈవో శ్రీధర్‌రాజా, డీఈవో ప్రేమకుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, మెప్మా పీడీ సుధాకరరావు తదితరులు ఉన్నారు.

దిక్సూచి
DIKSUCHI

ఐఎస్‌బీలో మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లు

ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)- మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్, పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు అందుబాటులో ఉన్నాయి. హైదరాబాద్, మొహాలీ క్యాంపస్‌లు వీటిని అందిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ప్రోగ్రామ్‌లు పూర్తిచేసినవారికి ప్లేస్‌మెంట్స్ కల్పిస్తారు.

- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: జూలై 28
- వెబ్‌సైట్: isb.edu



పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లు

పీజీపీ ఇన్ మేనేజ్‌మెంట్: ప్రోగ్రామ్ వ్యవధి ఏడాది. ఇది ఫుల్ టైమ్ రెసిడెన్షియల్ ప్రోగ్రామ్. దీనిని ఎంబీఏ డిగ్రీకి సమానంగా పరిగణిస్తారు. ఇందులో భాగంగా ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్ కూడా ఉంటుంది.
అర్హత: ఏదేని డిగ్రీ/పీజీ ఉత్తీర్ణులై ఉండాలి. జీమ్యాట్/జీఆర్ఈ వ్యాలిడ్ స్కోర్ తప్పనిసరి. కనీసం రెండేళ్ల ప్రొఫెషనల్ అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15

పీజీపీఎంఏఎక్స్: ప్రోగ్రామ్ వ్యవధి 15 నెలలు. దీనిని సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లకు, బిజినెస్ ఓనర్స్‌కు ఉద్దేశించారు. ఇది ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ డిగ్రీకి సమానం. ప్రోగ్రామ్ మొత్తానికి 24 క్రెడిట్లు నిర్దేశించారు.
అర్హత: ఏదేని డిగ్రీ/సీఏ/ఐసీడబ్ల్యూఏఐ ఉత్తీర్ణులు అప్లయ్ చేసుకోవచ్చు. కనీసం పదేళ్ల అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 1

పీజీపీప్రో: ప్రోగ్రామ్ వ్యవధి 18 నెలలు. దీనిని వర్కింగ్ ప్రొఫెషనల్స్‌కు ప్రత్యేకించారు. ముంబై, బెంగళూరు క్యాంపస్‌లలో ఈ ప్రోగ్రామ్ అందుబాటులో ఉంది. ఇది వీకెండ్ ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ ప్రోగ్రామ్‌నకు సమానం. ఫైనాన్స్, మార్కెటింగ్ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి. ఇంటర్వ్యూ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.
అర్హత: ఏదేని డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కనీసం అయిదేళ్ల అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 18

పీజీపీఎంఎఫ్‌ఏబీ: ప్రోగ్రామ్ వ్యవధి 15 నెలలు. ఇది మాడ్యులర్ ప్రోగ్రామ్. దీనిని కుటుంబ పరంగా సొంత బిజినెస్‌లు నిర్వహిస్తున్నవారికి ఉద్దేశించారు. ఇందులో బిజినెస్ ఆపరేషన్స్, మేనేజ్‌మెంట్ మెథడాలజీ, టూల్స్ అండ్ టెక్నిక్స్, లీడర్‌షిప్ టెక్నిక్స్ నేర్పిస్తారు. ప్రోగ్రామ్‌లో భాగంగా రెండు ఇంటర్నేషనల్ ఇమ్మర్షన్ ప్రోగ్రామ్‌లు ఉన్నాయి.
అర్హత: ఏదేని డిగ్రీ/సీఏ ఉత్తీర్ణులై ఉండాలి. అనుభవం తప్పనిసరి కానప్పటికీ కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.15,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మొదటి రౌండ్‌కు నవంబరు 10; రెండో రౌండ్‌కు 2025 మార్చి 9

అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్ ఇన్ బిజినెస్ అనలిటిక్స్(ఏఎంపీబీఏ)

ప్రోగ్రామ్ వ్యవధి 15 నెలలు. ఇది హైబ్రిడ్ లెర్నింగ్ ప్రోగ్రామ్. ప్రోగ్రామ్‌లో భాగంగా డేటా మేనేజ్‌మెంట్, ప్రోగ్రామింగ్, స్టాటిస్టిక్స్, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, బిజినెస్ అప్లికేషన్స్ అంశాలకు సంబంధించి థియరీ సెషన్స్, ప్రాక్టికల్ ట్రెయినింగ్ ఉంటాయి. ఫౌండేషనల్ ప్రాజెక్టులు, క్యాప్‌స్టోన్ ప్రాజెక్టులు పూర్తిచేయాల్సి ఉంటుంది. సంస్థ నిర్వహించే ఆన్‌లైన్ అడ్మిషన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూల ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు.
అర్హత: ఇంజనీరింగ్, టెక్నాలజీ, స్టాటిస్టిక్స్, మేథమెటిక్స్ సైన్స్ విభాగాల్లో డిగ్రీ/పీజీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. మేథమెటిక్స్, ప్రోగ్రామింగ్ అంశాల్లో పూర్తి పరిజ్ఞానం ఉండాలి. అడ్మిషన్ నాటికి కనీసం రెండేళ్ల ప్రొఫెషనల్ అనుభవం తప్పనిసరి. జీమ్యాట్/జీఆర్ఈ/క్యాట్/ఎన్‌మ్యాట్ వ్యాలిడ్ స్కోర్ ఉన్నవారు అడ్మిషన్ టెస్ట్ రాయనవసరం లేదు.

'సర్దార్ పటేల్' టెక్స్‌టైల్ స్కూల్లో డిగ్రీ, ఎంబీఏ

కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ, కోయంబత్తూరులో నిర్వహిస్తున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ టెక్స్‌టైల్స్ అండ్ మేనేజ్‌మెంట్(ఎస్‌వీపీఐటీఎం)-డిగ్రీ, ఎంబీఏ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. సంస్థ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్(ఎస్‌వీపీఈటీ)/సీయూఈటీ స్కోర్ ద్వారా అడ్మిషన్స్ ఇస్తారు. ఎంబీఏ ప్రోగ్రామ్‌నకు ఇతర మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్ స్కోర్‌లను కూడా అనుమతిస్తారు.

డిగ్రీ ప్రోగ్రామ్‌లు: మూడేళ్ల వ్యవధి గల బీఎస్సీ (టెక్స్‌టైల్స్/టెక్నికల్ టెక్స్‌టైల్స్), బీబీఏ టెక్స్‌టైల్ బిజినెస్ అనలిటిక్స్; నాలుగేళ్ల వ్యవధి గల బీఎస్సీ(టెక్స్‌టైల్ అండ్ అప్పారెల్ డిజైన్)(ఆనర్స్/రీసెర్చ్) ప్రోగ్రామ్‌లు ఉన్నాయి. ఇవి ఫుల్ టైమ్ ప్రోగ్రామ్‌లు. బీఎస్సీ(టెక్స్‌టైల్ అండ్ అప్పారెల్ డిజైన్)(ఆనర్స్/రీసెర్చ్) ప్రోగ్రామ్‌లో మూడేళ్ల కోర్సు పూర్తిచేసిన తరవాత బీఎస్సీ(టెక్స్‌టైల్ అండ్ అప్పారెల్ డిజైన్) డిగ్రీతో ప్రోగ్రామ్‌నుంచి వైదొలగే వీలుంది.

ఎంబీఏ: ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. ఇందులో టెక్స్‌టైల్ మేనేజ్‌మెంట్, అప్పారెల్ మేనేజ్‌మెంట్, రిటైల్ మేనేజ్‌మెంట్, టెక్నికల్ టెక్స్‌టైల్స్ మేనేజ్‌మెంట్, టెక్స్‌టైల్ బిజినెస్ అనలిటిక్స్ స్పెషలైజేషన్‌లు ఉన్నాయి.

ఎస్‌వీపీ ఎంట్రెన్స్ టెస్ట్: దీనిని ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. ఇందులో మొత్తం 50 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష సమయం గంట.

షార్ట్ టర్మ్ సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లు: మెడికల్ టెక్స్‌టైల్ మేనేజ్‌మెంట్, నాన్ వోవెన్ టెక్స్‌టైల్స్ మేనేజ్‌మెంట్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ అప్లికేషన్స్ ఇన్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీ ప్రోగ్రామ్‌లు ఉన్నాయి. మొదటి రెండు ప్రోగ్రామ్‌ల వ్యవధి 30 గంటలు. చివరి ప్రోగ్రామ్ వ్యవధి 15 గంటలు. వీటిని ఆన్‌లైన్ మోడ్‌లో నిర్వహిస్తారు.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** జనరల్/ఓబీసీ అభ్యర్థులకు రూ.500; దివ్యాంగులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు లేదు.
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** జూలై 31
- **వెబ్‌సైట్:** www.svpitm.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో..
సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.
లేదా ఈ కింది యూఆర్ఎల్
https://ejyothy.com/SCMrlyS లో చదవండి.

SCHOLARSHIP ALERT

Description: An initiative of Aadhar Housing Finance Limited(AHFL) to ensure equal educational opportunities for all physically disabled students, irrespective of their geographical location, gender, or socio-economic condition.

Aadhar Kaushal Scholarship Program for Youth with Disabilities

Eligibility: Students with physical disabilities pursuing general or professional undergraduate courses across India. Pan-India students can apply. Students must have achieved a minimum of 60% marks in the preceding academic year. Applicants with a gross annual family income of up to INR 2.5-3 lakh are eligible to apply.
Prizes & Rewards: Scholarship between INR 10,000 - INR 50,000 ***Last Date:*** 23-07-2024
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/AKSP1

Muskaan Scholarship Program

Description: A CSR initiative by Valvoline Cummins to offer financial assistance and mentorship support to children of commercial drivers(LMV/HMV), mechanics and individuals from the Economically Weaker Section (EWS) category, ensuring continuity in their education.
Eligibility: Students studying in Classes 9 to 12 from the southern, eastern, and north-eastern states (Assam, Manipur, Nagaland, Mizoram, Tripura, Aru nachal Pradesh, Sikkim, Odisha, Bihar, Puducherry, Chhattisgarh, Kerala, Telangana, Andhra Pradesh, Jharkhand, Karnataka, Meghalaya, Tamil Nadu, and West Bengal) are eligible to apply. The scholarship is available to children of commercial drivers (LMV/ HMV), mechanics and children from the Economi cally Weaker Section (EWS) category. Applicants must have scored 60% or above in their previous class to be eligible. The total family income from all sources should not exceed INR 8 lakh per annum.
Prizes & Rewards: Scholarship of up to INR 12,000 and mentorship support
Last Date to Apply: 03-09-2024
Application mode: Online Application only
Short Url: www.b4s.in/aj/MKSP1

IDFC FIRST Bank MBA Scholarship

Description: IDFC FIRST Bank MBA Scholarship is a need-based scholarship program run by IDFC FIRST Bank to financially support students with a family income of less than INR 6 lakh per annum. The purpose of this scholarship is to make post-graduate studies in business management accessible to meritorious students who are unable to pursue higher studies due to financial constraints.
Eligibility: Indian students enrolled in the first year of a 2-year full-time MBA program for the class of 2024 at selected educational institutions may apply for this scholarship. Applicants' gross annual family income should be less than or equal to INR 6 lakh. Applicants must have a valid mobile number linked to their Aadhaar number.
Prizes & Rewards: INR 2 lakh for 2 years of MBA studies (INR 1 lakh/year)
Last Date to Apply: 31-07-2024
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/IFBMS5


buddy4study.com

నవ్య | చిత్రజ్యోతి



వెబ్ సిరీస్‌లో త్రిష

హీరోయిన్ త్రిష తొలిసారిగా ఓ వెబ్ సిరీస్‌లో నటిస్తున్నారు. అనూహ్యమైన మలుపులతో, ఉత్కంఠభరితంగా సాగే ఆ సిరీస్ పేరు 'బృంద'. సోనీ లివ్‌లో ఆగస్టు 2న ఇది స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, మరాఠీ, బెంగాలీ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతుండడం విశేషం. ఈ సిరీస్ గురించి దర్శకుడు సూర్య మనోజ్ వంగాల మాట్లాడుతూ 'ఆద్యంతం సస్పెన్స్‌తో 'బృంద' సిరీస్ సాగుతుంది. శక్తిమంతమైన ఫిమేల్ లీడ్ నేరేటివ్ స్టోరీ ఇది. దీన్ని చూశాక ఇప్పటిదాకా నమ్ముతున్న నమ్మకాల మీద ఫోకస్ పెరుగుతుంది. ఈ జోనర్‌లో వచ్చే సినిమాలకు కొత్త నిర్వచనం చెప్పేలా ఉంటుంది' అన్నారు. సూర్య మనోజ్ వంగాల, పద్మావతి మల్లాది కలసి రూపొందించిన స్క్రీన్‌ప్లే సిరీస్‌కు హైలైట్ అవుతుందని అంటున్నారు. డ్రామా, క్రైమ్, మిస్టరీ అంశాలతో రూపొందిన ఈ సిరీస్‌కు శక్తికాంత్ కార్తిక్ సంగీతం అందించారు. దినేష్ కె బాబు ఛాయాగ్రాహకుడు. ఇంద్రజిత్ సుకుమారన్, జయప్రకాశ్, ఆమని, రవీంద్ర విజయ్, ఆనంద్ సామి, రాకేందు మౌళి తదితరులు నటించారుజ



కేస్ నంబర్ 15 ఏమిటి?

అజయ్, రవిప్రకాశ్, హర్షిణి, మాండవియ సెజల్, చమ్మక్ చంద్ర, చిత్రం శ్రీను ముఖ్య పాత్రల్లో నటించిన చిత్రం 'కేస్ నం.15'. తడకల వంకర్‌రాజేశ్ స్వీయ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'కేస్ నం.15' ఈ నెల 26న విడుదల కానుంది. ఈ సందర్భంగా తడకల వంకర్‌రాజేశ్ మాట్లాడుతూ "సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్న ఈ చిత్రంలోని సన్నివేశాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురి చేస్తాయి. సినిమాను ఎక్కడా రాజీ పడకుండా తెరకెక్కించాం. ఇందులో నటించిన ప్రతి ఒక్కరికీ మంచి పేరు వస్తుంది" అని చెప్పారు. ఈ చిత్రానికి ఎడిటర్: ఆర్.కె.స్వామి, సినిమాటోగ్రఫీ: ఆనమ్ వెంకట్, సంగీతం: జాన్.

భారతీయుడు-2 బృందానికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు





భారతీయుడు-2 సినిమా బృందానికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి మద్దతుగా నటుడు కమల్‌హాసన్‌తో పాటు చిత్ర బృందం శంకర్, సిద్దార్థ, సముద్రఖని కలిసి డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా అవగాహన వీడియో రూపొందించడం హర్షించదగ్గ విషయమన్నారు. కాగా గత వారం కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద యాంటీ నార్కొటిక్స్ బ్యూరోకు కొత్త వాహనాలు ప్రారంభించిన సమయంలో డ్రగ్స్ నిర్మూలనకు సినీ పరిశ్రమ తమ వంతు సహకారం అందించాలని సీఎం సూచించారు. ప్రతి సినిమా విడుదల సమయంలో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నటీనటులు కనీసం రెండు నిమిషాల నిడివితో వీడియో చిత్రీకరించి ఇవ్వాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు సినీ ప్రముఖులు, క్రీడా కారులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేస్తున్నారు.

నా మాటల్ని అపార్థం చేసుకున్నారు

'భారతీయుడు 2' ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తను మాట్లాడిన మాటల్ని అపార్థం చేసుకున్నారని సిద్ధార్థ్ చెప్పారు. డ్రగ్స్ కట్టడికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు ఇస్తాను. సీఎం సార్.. మేం ఎప్పుడూ మీతోనే" అంటూ ప్రత్యేకంగా విడుదల చేసిన వీడియోలో ఆయన పేర్కొన్నారు.



వినోదాత్మకంగా పేకమేడలు

'నా పేరు శివ', 'అంధగారం' 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న వినోద్‌కిషన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'పేకమేడలు'. అనూష కృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్నారు. నీలగిరి మామిళ్ల దర్శకత్వంలో 'ఎవరికీ చెప్పొద్దు' సినిమా ఫేమ్ రాకేశ్ వర్రే సినిమాను నిర్మిస్తున్నారు. టీజర్, పాటలు లాంచ్ చేసి.. ఇప్పటికే పలు రకాల విభిన్న ప్రమోషన్ కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకుంది చిత్రబృందం. మంగళవారం ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు నీలగిరి మామిళ్ల మాట్లాడుతూ "సామాన్యుల జీవితాల్లో జరిగే సంఘటనల ఆధారంగా ఈ సినిమా కథను రాసుకున్నాను. వినోదంతో పాటు భావోద్వేగాలను మిళితం చేసిన సినిమా ఇది" అని అన్నారు. చిత్ర నిర్మాత రాకేశ్ వర్రే మాట్లాడుతూ "ఇది కేవలం ఒక వినోదాత్మక చిత్రమే కాదు.. ఒక భార్య తన భర్తకు అన్ని వేళలా ఎంతగా సపోర్ట్ చేస్తుందో చూపించే చిత్రం" అని చెప్పారు. "ఈ సినిమా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను" అని హీరో వినోద్‌కిషన్ అన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: సృజన అడుసుమిల్లి, హంజా అలీ, డీఓపీ: హరిచరణ్.కె, సంగీతం: స్మరణ్‌సాయి.

కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలకు ప్రేక్షకుల ఆదరణ ఎక్కువగా లభిస్తున్న ప్రస్తుత తరుణంలో దర్శకనిర్మాతలు ఇప్పుడు విభిన్న కథాంశాలను ఎన్నుకుంటూ చిత్రాలు నిర్మిస్తున్నారు. ఆ కోవలో వస్తున్న మరో చిత్రం 'కళింగ'. ఇంతకుముందు 'కిరోసిన్' చిత్రంలో నటించిన ధ్రువ వాయు ఈ సినిమాలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. దర్శకుడు కూడా ఆయనే. ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సీనియర్ రైటర్ విజయేంద్రప్రసాద్ విడుదల చేశారు. సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పోస్టర్‌లో హీరో, అతని వెనుక ఉగ్ర రూపంలో ఉన్న లక్ష్మీ నరసింహస్వామి విగ్రహం, హీరో చేతిలో కాగడ... ఇవన్నీ సినిమా మీద ఆసక్తి పెంచుతున్నాయి. ప్రగ్యా నయన్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'ఆడుకాలం' నరేన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మురళీధర్ గౌడ్, లక్ష్మణ్, తనికెళ్ల భరణి, సమ్మెట గాంధీ, బలగం సుధాకర్, సంజయ్‌కృష్ణ, హరిశ్చంద్ర తదితరులు ఇతర ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి నిర్మాతలు దీప్తి కొండవీటి, పృథ్వీ యాదవ్.



దర్శకుడే హీరో!

గుండెపోటుతో ఉషా ఉతప్ భర్త కన్నుమూత



ప్రముఖ గాయని ఉషా ఉతప్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. ఆమె భర్త జానీ చాకో ఉతప్ సోమవారం రాత్రి కన్నుమూశారు. ఆయన వయసు 78 ఏళ్లు. కోల్‌కతాలోని వారి ఇంట్లో టీవీ చూస్తున్న సమయంలో ఆయనకు గుండె పోటు రావడంతో హుటాహుటిన ఆస్పత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే ఆయన మరణించారని వైద్యులు తెలిపారు. ఈ దంపతులకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు.

నాగులాపురం నాగమ్మ



మంచు లక్ష్మీ ప్రధాన పాత్రలో నటిస్తున్న పాన్ ఇండియా పీరియాడికల్ డ్రామా 'ఆది పర్వం'. శివకంఠంనేని, ఆదిత్య ఓం, ఎస్తర్ నోరోనా, శ్రీజిత ఘోష్, సుహాసిని కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంజీవ్ మేగోటి దర్శకత్వంలో ఎమ్.ఎస్.కె.రచన నిర్మిస్తున్నారు. మంగళవారం ఈ సినిమా సాంగ్‌ను మేకర్స్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా సంజీవ్ మేగోటి మాట్లాడుతూ "ఈ సినిమాలో మంచు లక్ష్మీ 'నాగులాపురం నాగమ్మ'గా నటిస్తున్నారు. ఆ పాత్రలో ఆమె నట విశ్వరూపం చూస్తారు. ఆమె చేసిన యాక్షన్ సీక్వెన్సులు సినిమాకే హైలైట్" అని చెప్పారు. "ఆదిపర్వం' మీ అందరికీ నచ్చేలా ఉంటుంది" అని మంచు లక్ష్మీ అన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: పవన్ శేఖర్ పసువులేటి, సినిమాటోగ్రఫీ: ఎస్.ఎన్.హరీశ్, సంగీతం: మాధవ్ సైబా, సంజీవ్ మేగోటి, బి.సుల్తాన్ వలి, ఓపెన్ బనానా, లుబెక్ లీ మార్విన్.



'నన్ను దోచుకుందువటే' చిత్రంతో ఆరంగేట్రం చేసి.. వరుస సినిమాల్లో నటించారు నభా నటేశ్. కానీ 2021లో వచ్చిన 'మాస్ట్రో' సినిమా తర్వాత తెరపై కనిపించలేదు. ఈ విరామానికి కారణాన్ని ఆమె లేటెస్ట్‌గా నటించిన 'డార్లింగ్' సినిమా ట్రైలర్ లాంచ్‌లో తెలిపారు. "2022లో నాకు యాక్సిడెంట్ అయ్యింది. ఆ సమయంలో నా చేతిలో మూడు ప్రాజెక్ట్స్ ఉన్నందున.. వాటిని పూర్తి చేసేందుకు సర్జరీ చేసుకుని తగినంత విరామం లేకుండా సెట్స్‌లో

ఈ గ్యాప్ నాకు చాలా నేర్పింది

అడుగుపెట్టాను.. దాంతో ఆ గాయం తిరగబెట్టింది. అందుకే ఇన్నేళ్లు సినిమాలకు దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇప్పటివరకూ నేను గ్లామరస్ పాత్రలే ఎక్కువ పోషించాను. ఈ గ్యాప్ నాకు చాలా నేర్పింది. ఇప్పటి నుంచి నటనా ప్రాధాన్యమున్న పాత్రల్లోనూ నటించాలనుకుంటున్నాను. అందుకే స్క్రిప్‌ల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాను" అని చెప్పారు. నభా నటించిన 'డార్లింగ్' చిత్రం ఈ నెల 19న విడుదల కానుండగా, ఆమె నటిస్తున్న 'స్వయంభు' చిత్రం ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/sLtj82Y లో చదవండి.

ఎస్.కోట అభివృద్ధి బాట పట్టేనా?

- ఎట్టకేలకు పూర్తిస్థాయి ఈవో..
- పంచాయతీలో స్వాగతం చెబుతున్న సమస్యలు
- పారిశుధ్య కార్మికులకు నెలలుగా అందని జీతాలు
- వైసీపీ పాలనలో కుంటుపడిన ప్రగతి

శృంగవరపుకోట, జూలై 9

శృంగవరపుకోట మేజర్ పంచాయతీకి ఎట్టకేలకు పూర్తిస్థాయి కార్యనిర్వాహక అధికారిని ప్రభుత్వం నియమించింది. విజయనగరం మండలం కొండకరకాం పంచాయతీలో గ్రేడ్-2 కార్యదర్శిగా పనిచేసిన వీవీ అనురాధకు గ్రేడ్-1 కార్యదర్శిగా పదోన్నతి రావడంతో ఈ పంచాయతీకి జిల్లా అధికారులు బదిలీ చేశారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఈమెకు పంచాయతీలో పలు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇన్నాళ్లూ అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా ఆధిపత్య పోరుకే వైసీపీ నేతలు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో ఈ పంచాయతీలో కార్యనిర్వాహక అధికారులుగా పూర్తి స్థాయిలో పని చేసేందుకు ఎవరూ ముందుకు వచ్చేవారు కాదు. ఐదేళ్లలో సగానికిపైగా ఇన్‌చార్జిలతోనే నడిచింది. దీంతో అభివృద్ధి కుంటుపడింది. పారిశుధ్య కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వడం లేదు.

ఇవీ సమస్యలు..

- పంచాయతీలో 36 మంది కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు, 13 మంది పర్మినెంట్ పారిశుధ్య కార్మికులు పని చేస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులకు మూడు నెలలుగా జీతాలు లేవు. పర్మినెంట్ వారికి ఆరు నెలలుగా జీతాలు ఇవ్వలేదు. వీరికి జీతాల రూపంలో ఇప్పటివరకు రూ.45 లక్షలు బకాయి ఉంది.
- స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ పంచాయతీని వైసీపీ కైవసం చేసుకోంది. ప్రజా ప్రతినిధుల ఆధిపత్య పోరులో పాలక వర్గం మధ్య విభేదాలు వచ్చాయి. రెండు వర్గాలుగా విడిపోయారు. ఈ క్రమంలో సర్పంచ్ గనివాడ సంతోషికుమారి సార్వత్రిక ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీలో చేరారు. 20 మంది వార్డు సభ్యుల్లో ఎనిమిది మంది వరకు టీడీపీకు చెందిన వారున్నారు. ఉప సర్పంచ్ మోపాడ కుమార్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టాలని చూస్తున్నారు. ఈ ప్రక్రియ వివాదానికి తావిచ్చే అవకాశం వుంది.
- పంచాయతీ పేరుకు గ్రామం కానీ పట్టణ రూపురేఖలు ఉంటాయి. రోజురోజుకు విస్తరిస్తోంది. పేదల ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు మౌలిక సదుపాయాలను పట్టించుకోలేదు. రోడ్లు, మురుగు కాలువ నిర్మాణాలు చేపట్టలేదు. పందులు, ఈగలు, దోమలకు అవాసాలుగా మారాయి.
- విశాఖ-అరకు రోడ్డుకు అనుకుని వున్న దేవిబొమ్మ కూడలి నుంచి ప్రభుత్వ జూనియర్, ఉన్నత పాఠశాల ఉమ్మడి మైదానం ప్రహరీకి ఆనుకుని చిరు వ్యాపారుల దుకాణాలు వున్నాయి. వీటితో ట్రాఫిక్ సమస్యతో పాటు చదువుకొనేందుకు వచ్చే విద్యార్థులకు ఇక్కడున్న చికెన్, మటన్ దుకాణాల నుంచి దుర్గంధం వస్తోందని, దుకాణాలు తొలగించాలని ఇటీవల పంచాయతీ అధికారులు నోటీస్‌లు అందించారు. అయితే వారంతా ఎమ్మెల్యేను కలిసి ఉపాధి పోగొట్టవద్దని కోరారు.
- ఇంటింటి కుళాయిల నిర్మాణానికి రోడ్లన్నింటినీ తవ్వేశారు. పైపులు వేసి మట్టిని కప్పిన కాంట్రాక్టరు అలాగే వదిలేయడంతో అంతర్గత రోడ్లన్నీ ఛిద్రమయ్యాయి.
- పంచాయతీ మధ్య నుంచి కొంగెడ్డవుంది. ఒకప్పుడు పంట కాలువగా ఉండే ఈ గెడ్డ ఇరువైపులా వున్న నివాసాల నుంచి వచ్చిన వాడుక నీరుతో మురుగుకాలువగా మారింది. వర్షాకాలంలో మురుగు నీరు ఇళ్లల్లోకి చేరుతోంది.
- వరద నీరు పారే కాలువలను మూసేయడంతో విశాఖ-అరకు రోడ్డు కొద్దిపాటి వర్షానికే చెరువులా మారుతోంది. ఇలా అనేక సమస్యలు కొత్త కార్యనిర్వాహక అధికారికి స్వాగతం చెబుతున్నాయి.



శృంగవరపుకోట మేజర్ పంచాయతీ కార్యాలయం

తోటపల్లి ప్రాజెక్టులో పడి వ్యక్తి మృతి


గోవిందరావు (ఫైల్)

గరుగుబిల్లి, జూలై 9: తోటపల్లి ప్రాజెక్టులో పడి వ్యక్తి మృ తి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి గరుగుబిల్లి ఎస్ఐ వై.అమ్మన్నరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గరుగుబిల్లికి చెందిన గొట్టిపల్లి గో విందరావు(55)కు మతిస్థిమితం లేకపోవడంతో పాటు అనా రోగ్యం కారణాలతో బాధపడుతున్నాడు. మంగళవారం ఉదయం ఇంటి నుంచి బయలుదేరి తోటపల్లి ఐటీడీఏ పార్కు, బో టు షికారు ప్రాంతంలోకి వెళ్లి అక్కడ నదిలో దూకాడు. నదిలో దూకిన సమాచారం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. గజఈతగాళ్ల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు. పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇదిలాఉండగా మృతునికి భార్య సత్యవతి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. నిరు పేద కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికు లు కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో విశాఖ వాసి..

పూసపాటిరేగ, జూన్ 9: రోడ్డు ప్రమాదంలో విశాఖ వాసి మృతి చెందిన ఘట న మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి ఎస్ఐ సన్యాశినాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ జిల్లా మద్రిపాలెం గ్రామానికి చెందిన విశ్రాంత పశువైద్యాధికారి పక్కి నర్సింగరావు(65) కారులో సోమవారం అతడి స్వగ్రామమైన శ్రీకాకుళం వెళ్లి మంగళవారం సాయంత్రం తిరిగి శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం కారులో బయలుదేరాడు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై పూస పాటిరేగ మండలం చోడమ్మఅగ్రహారం పంచాయతీ పరిధి సీపీ పరిశ్రమ వద్దకు వచ్చేసరికి కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అదే దిశలో ముందు వెళ్తు న్న లారీని కారు బలంగా ఢీకొంది. ఈ ఘటనలో లారీ వెనుకభాగంలోకి కారు చొచ్చుకుపోవడంతో కారులో ప్రయాణిస్తున్న నర్సింగరావు అక్కడికక్కడే మృతి చెందాడు. కారు డ్రైవరుకు గాయాలు కావటంతో చికిత్స నిమిత్తం స్థానిక ఆసు పత్రికి తరలించారు. ఘటనా స్థలానికి పోలీసులు వెళ్లి పరిశీలించగా ఎస్ఐ సన్యాశినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువతిని మోసగించిన కేసులో పదేళ్ల జైలు

బొబ్బిలి, జూలై 9: బొబ్బిలి పట్టణంలోని ఓ కాలనీకి చెందిన యువతిని పెళ్లి పేరుతో నమ్మించి మోసం చేసిన కేసులో నిందితునికి పదిసంవత్సరాల కఠిన కారాగారశిక్ష, 30 వేల రూపాయల జరిమానా విధిస్తూ ఉమెన్స్ కోర్టు, అడిషనల్ సెషన్స్ కోర్టు న్యాయాధికారి ఎన్.పద్మావతి మంగళవారం తీర్పును వెలువరించారు. దీనికి సంబంధించి పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. 2016 జూలై 7న బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొబ్బిలి పట్నంలో గుడారి వీధి కి చెందిన సర్వసిద్ధి వెంకటేష్‌పై అప్పటి సీఐ వై.రవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ప్రేమ, పెళ్లి పేరుతో నమ్మించి శారీరకంగా అనుభవించిన తరువాత పెళ్లి చేసుకునేందుకు నిరాకరించినట్లు ప్రధానమైన అభియోగం. ఈ కేసు పూర్వాపరా లను పరిశీలించిన తరువాత న్యాయమూర్తి నిందితునికి శిక్షవిధిస్తూ తీర్పు చెప్పా రు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా రఘురామ్ వ్యవహరించారు. ఈ కేసులో సేవలందించిన హెచ్‌సీ సీహెచ్ స్వామినాయుడును సీఐ మలిరెడ్డి నాగేశ్వరరావు ప్రత్యేకంగా అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

మక్కువ, జూలై 9: మక్కువలో జగనన్న కాలనీ నుంచి చెముడు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో మంగళవారం రాత్రి ఓ బైక్ అదుపు తప్పింది. దీంతో ఓ వృద్ధుడు మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. చెముడు గ్రామానికి చెందిన జి. వెంకటనాయుడు(60), ఎల్.శ్రీరామ్‌లు సమీప బంధువులు. మంగళవారం మార్కెట్ కోసమని బైక్‌పై వారు స్వగ్రామం నుంచి మక్కువ వచ్చారు. వారికి అవసరమైన సరుకులను కొనుగోలు చేసుకున్న తర్వాత రాత్రి తిరిగి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి పయనమయ్యారు. అయితే మార్గమధ్యలో ఎదురుగా వస్తున్న గేదెను తప్పించబోయి బైక్ బోల్తా పడింది. దీంతో తీవ్ర గాయాలపాలైన వెంకటనాయుడు, శ్రీరామ్‌లను స్థానికులు మక్కువలో ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం వారిని జిల్లాకేంద్రానికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ వెంకటనాయుడు మృతి చెందాడు. శ్రీరామ్‌ను కేజీహెచ్‌కు తరలించారు. దీనిపై మక్కువ ఎస్ఐ నర్సింహమూర్తి మాట్లాడుతూ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలిస్తామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

ప్రతి పశువుకూ టీకా వేయించండి

లక్కవరపుకోట: మండలంలోని రైతులందరూ తమ పశువులకు లంపీ స్కిన్ డిసీజ్ వ్యాక్సిన్ వేయించాలని మల్లివీడు పశువైద్యాధికారి ఎం.తులసి తెలిపారు. మంగళవారం ఆమె కల్లేపల్లి గ్రామంలో పశుగ్రాస వారోత్సవాలు నిర్వహించారు. రైతులకు ప్రభుత్వం రాయి తీపై గడ్డివిత్తనాలు అందజేస్తోందని తెలిపారు. 115 కే 5 కిలోల జొన్నరకం గడ్డి విత్తనాలు ఇస్తామన్నారు. పశు వుల్లో లంపీ స్కిన్ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా వ్యాక్సిన్ వేసుకోవాలన్నారు. అనంతరం రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్లు రమేష్, సాంబ పాల్గొన్నారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

విజయనగరం రూరల్: ఇన్నర్‌వీల్ క్లబ్ విజయనగరం శాఖ ఆధ్వర్యంలో సారధి వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా నగరంలోని విభిన్న ప్రతిభావంతుల కోసం కంప్యూటర్ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.. ఆ క్లబ్ ప్రతినిధులు ఎ లక్ష్మీశ్రీనివాస్, నీతా విజ్వాణి, కాపుగంటి రాధిక, జి శిరీష, కల్పన తదితరులు మాట్లాడుతూ, ఇన్నర్‌వీల్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు విజయనగరంలో విద్య, వైద్యానికి సంబంధించిన పలు ప్రాజెక్టులు రూపకల్పన చేస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే తొలి కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల కోసం ఉచిత కంప్యూటర్ శిక్షణ ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని విభిన్న ప్రతిభావంతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

రేపు మండల సమావేశం

రామభద్రపురం, జూలై 9: ఈ నెల 11వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఈశ్వరమ్మ తెలిపారు. ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించనున్న ఈ సభలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పూర్తి సమాచారం హాజరుకావాలని ఆమె కోరారు.

సచివాలయాలకు సీఎం, పవన్ చిత్రపటాలు

విజయనగరం దాసన్నపేట : జిల్లా కేంద్రంలోని 15వ డివిజన్ సచివాలయంలో జనసేన పార్టీ నాయకులు రాజేష్, టీడీపీ నాయకులు చోడిపల్లి రామారావు ఆధ్వర్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ, జిల్లా కేంద్రంలోని అన్ని సచివాలయాల్లో ఇరు పార్టీల అధినేతల చిత్రపటాలను ఏర్పాటు చేసే విధంగా అధికారులు చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి శ్రీను, టి మధు, విమల, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పునీత ఆంథోని పండుగ

బొబ్బిలి: పట్టణంలోని ఆర్‌సీఎం చర్చి పరిధిలోని క్రైస్తవ భక్తులంతా సోమవారం పునీత ఆంథోని పండుగను ఘనంగా జరుపుకున్నారు. పల్లకీతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చర్చిలో ప్రార్థనలు చేశారు.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలు పాటించాలి: మున్సిపల్ ఆర్డీ


మాట్లాడుతున్న మున్సిపల్ ఆర్డీ నాగరాజు

బొబ్బిలి: మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణకు సంబంధించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలను అమలు చేయాలని మున్సిపల్ రీజనల్ డైరెక్టర్ జి.నాగరాజు ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశపు హాలులో సచివాలయాల వార్డు అడ్మిన్ సెక్రటరీలు, శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ కార్యదర్శులు, పర్యావరణ, శానిటరీ, రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి, వాటిని ఎరువులుగా తయారు చేసే ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు సంపూర్ణమైన అవగాహన కల్పించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి, పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర నిధులు పంచాయతీలకే ఇవ్వాలి

రాజాం రూరల్: కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న నిధులతో పాటు 15వ ఆర్థిక సంఘ నిధులను నేరుగా పంచాయతీలకే జమయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్‌మోహన్‌నాయుడిని టీడీపీ విజయనగరం జిల్లా లోక్‌సభ అధికార ప్రతినిధి వంగా వెంకటరావు విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకులతో పాటు మంత్రి రామ్మోహన్ నాయుడిని నిమ్మాడలో మంగళవారం కలిశారు.

సినిమా థియేటర్లను తనిఖీ చేసిన ఆర్డీవో


సినిమా థియేటర్లను తనిఖీ చేస్తున్న ఆర్డీవో సాయిశ్రీ

బొబ్బిలి, జూలై 9: బొబ్బిలి పట్టణంలో పలు సినీ థియేటర్లను ఆర్డీవో ఎ.సాయిశ్రీ మంగళవారం తనిఖీ చేశారు. థియేటర్ లోపల, బయట సౌకర్యాలు పరిశీలించారు. సౌండ్ సిస్టమ్‌పై ఆరా తీశారు. తినుబండారాల రేట్లను అడిగి తెలుసుకు న్నారు. అధిక రేట్లకు టికెట్లు, తినుబండారాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అక్కడ సిబ్బందిని హెచ్చరించారు. పరిశుభ్ర మైన తాగునీటిని అందించాలని ఆదేశించారు. ఆమె వెంట తహసీల్దారు త్రినా థరావునాయుడు, హెచ్‌డీటీ చిన్నారావు, ఆర్ఐ కల్యాణచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారులు సహకరిస్తే ఆక్రమణలు తొలగిస్తాం

- కమిషనర్ రామ అప్పలనాయుడు

రాజాం రూరల్, జులై 9: వ్యాపారులంతా సహకరిస్తే కాల్వలపై ఆక్రమణలు తొలగించి మురుగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని రాజాం మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు స్పష్టం చేశారు. 'ఫుట్‌పాత్‌లనూ వదల్లేదు' శీర్షికన గతనెల 25న ఆంధ్రజ్యోతి కథనం ప్రచురితమైన నేపథ్యంలో కమిషనర్ రామ అప్పలనాయుడు మాధవబజార్‌లో పలు మార్లు పర్యటించారు. ఆక్రమణలను పరిశీలించారు. ఏమేర కొట్టివేతలు చేయాలో నిర్ధారించి మార్క్ చేశారు. మంగళవారం పట్టణంలోని మాధవబజార్‌లో మురుగునీటితో పొంగి పొర్లుతున్న కాల్వలను, కాల్వలపై శాశ్వత నిర్మాణాలను శానిటరీ అధికారి ప్రసాదరావుతో కలిసి పరిశీలించారు. షాపుల యజమానులతో మాట్లాడారు. షాపుల్లోకి వెళ్లేందుకు మినహా కాల్వలపై ఉన్న ఆక్రమణలను తొలగించాల్సి ఉందన్నారు. ఇందుకు ఈనెల 13 వరకూ సమయం ఇచ్చారు. 14న ఆదివారం కొట్టివేతలు ప్రారంభించి మురుగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని వ్యాపారులతో కమిషనర్ స్పష్టం చేశారు. వ్యాపారులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆక్రమణలు తొలగించనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే వేసిన మార్కింగ్ ప్రకారం కొట్టివేతలు తప్పవని, అందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని కమిషనర్ స్పష్టం చేశారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు నంది సూర్యప్రకాశరావు, గోపి తదితరులు ఉన్నారు.

కళాను కలిసిన డీఈవో, ఏపీటీఎఫ్ నేతలు

రాజాం, జూలై 9: చీపురుపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి కిమిడి కళావెంకట్రావును జిల్లా విద్యాశాఖాధికారితో పాటు, ఏపీటీఎఫ్ రాజాం జోన్ టీమ్ ప్రతినిధులు మంగళవారం సాయంత్రం రాజాం కళాక్యాంప్ కార్యాలయంలో కలిశారు. కళాను వీరు మర్యా దపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కళాను కలిసినవారిలో డీఈవోతో పాటు, రేగిడి ఎంఈవో వరప్రసాదరావు తదితరులు ఉన్నారు. అనంతరం కళా తన క్యాంప్ కార్యాలయంలో కలిసిన చీపురుపల్లి ఆర్‌ఈసీఎస్, వెటర్నరీ కాలేజీ అధికారులతో సమీక్షించారు. పెండింగ్ పనులు త్వరితగతిన గుర్తించి సత్వరమే పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

కేంద్రమంత్రి దృష్టికి హమాలీల సమస్యలు


కేంద్రమంత్రికి బొబ్బిలి వీణను బహూకరిస్తున్న బేబీనాయన

బొబ్బిలి: బొబ్బిలి రైల్వే స్టేషన్‌లో లోడింగ్ అన్‌లోడింగ్ కేంద్రాన్ని యథాతథంగా కొనసాగించాలని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన నాయుడును ఎమ్మెల్యే బేబీనాయన నాయకత్వంలో పట్టణ కళాసీ సంఘం నాయకులు కోరారు. శ్రీకాకుళంలోని మంత్రి నివాసంలో సోమవారం బేబీనాయనతో పాటు కార్మిక నాయకులు కలుసుకుని ఈ సమస్యను వివరించారు. గతంలో ఈ సమస్యపై రైల్వే ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు అనేక సార్లు విన్నవించుకున్నామన్నారు. దీనిపై రైల్వేమంత్రితో మాట్లాడి తమ కార్మికులకు న్యాయం చేయాలని బేబీనాయన కోరడంతో మంత్రి కింజరాపు సానుకూలంగా స్పందించినట్లు వర్మ తెలిపారు.

అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

రామభద్రపురం: రాష్ట్రంలో ఉన్న అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి ఎన్నికల ముందు పాలకులు ఇచ్చిన అన్ని హామీలు అమలు చేయాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ బాడంగి ప్రాజెక్టు కమిటీ తరఫున రాష్ట్ర మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి తన నివాసంలో మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రమణమ్మ, లక్ష్మీ, రాధ, సత్యవతి మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్‌వాడీలు సమ్మె చేసినపుడు ప్రతిపక్షంలోని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు.

ఉచిత ఇసుక పాలసీ అభినందనీయం: కళా


మాట్లాడుతున్న కళా

రాజాం, జూలై 9: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీని తీసుకురావడం అభినందనీయమని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అన్నారు. మంగళవారం రాజాం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన వెంటనే అమలు చేయడం గర్వకారణమని, ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాటలేస్తోందని అన్నారు. టీడీపీ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షాన ఉంటుందని, అందుకే మొదటిసారిగా ఇసుక విష యంలో ఉచిత పాలసీని అమలు చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హా మీలను అంచలంచలుగా అమలు చేయడానికి ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని కళావెంకటరావు అన్నారు.

పశుగ్రాసం పెంపుపై దృష్టి సారించాలి


పాడిరైతులకు రాయితీ విత్తనాలు పంపిణీ చేస్తున్న జేడీ

శృంగవరపుకోట రూరల్, జూలై 9: పాడిరైతులు పశుగ్రాసం పెంపకంపై దృష్టి సారించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ వైవీ రమణ అన్నారు. మంగళవారం ధర్మవరం పశువైద్య శాఖ కార్యాలయ ఆవరణలో పశువైద్యాధికారి గనివాడ హేమ ఆధ్వర్యంలో పశుగ్రాస వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జేడీ మాట్లాడుతూ పాడిరైతులను ప్రోత్సహించేందుకు 75శాతం రాయితీతో ప్రభుత్వం పశుగ్రాస విత్తనాలు అందిస్తుంద న్నారు. లంపిస్కిన్ వ్యాధికి గురికాకుండా జిల్లావ్యాప్తంగా ఉన్న పశువులకు 2ల క్షల 20 వేల వాక్సిన్ డోసులు వేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీ చలపతిరావు, సర్పంచ్ గాలి సన్యాసయ్య, పాడిరైతులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

కలెక్టరేట్; జూలై 9: ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణపై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలంటూ జిల్లా ఏపీజీఈఏ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కంది వెంకటరమణ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేయడం వల్ల సంఘ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణపై అక్రమ కేసులు పెట్టారని చెప్పారు. ఈమేరకు డీఆర్‌వో అనితకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు బాలభాస్కరరావు, పువ్వల శ్రీనివాసరావు, చింతల వెంకట సతీష్, శేఖర్, బాలాజీ పాణిగ్రాహి, అనిల్ కుమార్, వెంకటేశ్వరరావు, సత్తిబాబు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది తీరు మారకుంటే చర్యలు

గరుగుబిల్లి: ఉపాధి హామీ పథకం నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నా తీరు మారకపోవడంపై డ్వామా ప్రాజెక్టు అధికారి కె.రామచంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సిబ్బంది తీరు మారకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం గరుగుబిల్లి ఎంపీడీవో కార్యాలయం 18వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా 25 పంచాయతీల పరిధిలో ఏడాది పాటు నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాలను డీఆర్పీలు అధికారుల సమక్షంలో చదివి వివరించారు. అధికంగా పలు పంచాయతీల్లో మస్తర్లకు సంబంధించి సంతకాలు, వేలిముద్రలు లేకుండా చెల్లించినట్లు గుర్తించడంపై పీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో మస్తర్లు లేకుండా ఎలా చెల్లింపులు చేశారని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉరిటి రామారావు, జడ్పీ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు, సీతంపేట క్లస్టర్ ఏపీడీ గుంట్రెడ్డి శ్రీహరినాయుడు, ఎంపీడీవో పి.సూర్యనారాయణ, జిల్లా అంబుడ్స్‌మెన్ ప్రతినిధి కె.సన్యాసిరాజు, ఎస్ఆర్‌పీ బి.దాసు, ఏపీవో ఎం.గౌరీనాథ్, డీఆర్‌పీలు బి.శివ, బి.శ్రీనివాసరావు, బి.వరహమూర్తి, ఎం.నారాయణమూర్తి పాల్గొన్నారు.

ఎరువులు విక్రయిస్తే చర్యలు

రాజాం: రాజాం పట్టణంలో సోమవారం రాత్రి ఎరువుల షాపును ప్రత్యేక బృందం తనిఖీ చేసింది. ఏలూరు జిల్లా కైకలూరు వ్యవసాయ శాఖ ఏడీ గంగాధర్‌రావు, విశాఖపట్నం డీఎస్పీ తాతారావు బృందం తనిఖీ చేసి పురుగు మందులకు సంబంధించి కొన్ని ఆధారాలు లేక పోవడంతో సుమారు రూ 24 లక్షల విలువగల పురుగులు మందులను మూడు రోజుల పాటు షాపును తెరిసినా అమ్మకాలు చేపట్టవద్దని ఆదేశించారు.

మంత్రి సంధ్యారాణిని కలిసిన నాయకులు

విజయనగరం రూరల్: రాష్ట్ర మహిళ, స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని మంగళవారం ఆమె స్వగృహంలో టీడీపీ రాష్ట్ర పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, విజయనగరం పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల అభివృద్ధికి కృషి చేయాలని కోరామన్నారు.

కౌలురైతులకు కార్డుల పంపిణీ

బొబ్బిలి: మండలంలోని కలవరాయి రైతు సేవాకేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి ఏడీ మజ్జి శ్యామ్‌సుందర్ 70మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అనంతరం వేస్ట్ డీకంపోజర్ విధానంలో సేంద్రీయ ఎరువుల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయన ఎరువులను వినియోగించుకుండా సేంద్రీయ ఎరువుల వాడకం వలన ప్రయోజనాలను వివరించారు. తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ● **బాడంగి:** కౌలు రైతులకు గుర్తింపు కార్డులు తప్పనిసరిగా పొందాలని కోటిపల్లి సచివా లయం వ్యవసాయ సహాయకులు ఏగిరెడ్డి అనూక, వీఆర్వో గొట్టాపు రమేష్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని ఆకులకట్ట గ్రామంలో కౌలు రైతులకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంట రుణాలు, ఈ-పంట నమోదు, అన్నదాత సుఖీభవ, పంట నష్టపరిహారం, పంటల బీమా, పంట కొనుగోలు, రాయితీపై వ్యవసాయ పరికరాలు కౌలు రైతులకు సైతం అంది స్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల సత్యనారాయణ, టీడీపీ నాయకులు రావిపల్లి సింహాచలం, రైతులు పాల్గొన్నారు. ● **విజయనగరం రూరల్:** కౌలు రైతులు సీసీఆర్‌సీ కార్డులు తప్పనిసరిగా పొందాలని మండల వ్యవసాయాధికారి ఎం.ఉమా మహేశ్వర నాయుడు చెప్పారు. దుప్పాడ, జొన్నవలస గ్రామాల్లో కౌలు రైతులకు కార్డులు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్డులతో కౌలు రైతులు పంట రుణాలను పొందవచ్చునన్నారు. అన్నదాతా సుఖీభవ పథకం కూడా వర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కెళ్ల త్రినాథ్, కరుమజ్జి రాములప్పడు, నడుపూరు రాంబాబు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


విజయనగరం: కౌలు రైతులకు సీసీఆర్‌సీ కార్డులు అందజేస్తున్న ఏవో

విశాఖ టీడీపీ అభినందన సభలో ఎస్.కోట ఎమ్మెల్యే


విశాఖ టీడీపీ అభినందన సభలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

శృంగవరపుకోట: విశాఖ పట్టణం జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన పార్టీ అభినందన సభకు శృంగవరపుకోట శాసన సభ్యురాలు కోళ్ల లలిత కుమారి హాజరయ్యా రు. పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు గండి బాబ్జీ ఈ సభను ఏర్పాటు చేశారు. పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన ఎం.శ్రీభరత్, ఈ పార్లమెంటు పరిధిలో ఎన్నికైన శాసన సభ్యులతో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఎంపికైన పల్లాను అభినందించారు.

మొబైల్ రీచార్జీలను తగ్గించాలి

బొబ్బిలి: ప్రైవేట్ మొబైల్ రీచార్జీల టారిఫ్‌లను గణనీయంగా పెంచేశారని, వాటిని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం బొబ్బిలి పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు పి.శంకరరావు మాట్లాడుతూ మోదీ మూడోసారి అధికారంలోనికి వచ్చిన సందర్భంగా దేశప్రజలకు కానుకగా ఈ ధరలను పెంచేశారని ఎద్దేవా చేశారు. యుగంధర్, గౌరి తదితరులు పాల్గొన్నారు.

దోనుబాయి వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

సీతంపేట: మండలంలోని దోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో పనిచేస్తున్న ఓ అధికారిపై చర్యలు తీసుకోవాలని అదే ఆసుప త్రిలో విధులు నిర్వహిస్తున్న గిరిజన మహిళా ఉద్యోగి దోనుబాయి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. కులం పేరుతో దూషించారని గతంలో కూడా ఆయనపై ఎస్టీ కమిషన్‌కు, ఎస్పీకు ఫిర్యాదు చేసినా ఎలాంటి మార్పు రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా దీనిపై దోనుబాయి ఎస్ఐ అనిల్‌కుమార్‌ను వివరణ కోరగా.. ఫిర్యాదు అందిందని, ఎస్పీ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఖరీఫ్ తర్వాత పూర్తిస్థాయిలో 'ఉపాధి': డ్వామా పీడీ

గరుగుబిల్లి: ఖరీఫ్ పనులు పూర్తయిన తర్వాత పూర్తిస్థాయిలో పనులు కల్పించనున్నట్లు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ రామచంద్రరావు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా పరిధిలో ఉపాధి హామీ పథక నిర్వహణ మొదటి స్థానంలో ఉందని చెప్పారు. మంగళవారం గరుగుబిల్లిలో విలేకరులతో మా ట్లాడుతూ జిల్లాలోని 15 మండలాల్లో 98.60 లక్షల పనిదినాలు కల్పించినట్లు తెలిపారు. మెట్టప్రాంతాల్లోని ఆర్‌వోఎఫ్‌ఆర్ భూముల్లో అవసరమైన అభివృద్ధి పనులు జరుగుతాయని, వీటికి గాను 124 పంచాయతీలను గుర్తించామని, ఈ ప్రాంతాల్లో 150 రోజుల పనిదినాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఉద్యాన పంటలను సుమారు మూడు వేల ఎకరాల్లో, ఎవెన్యూ ప్లాంటేషన్ 50 కిలో మీటర్ల మేర, పలు రకాల మొక్కల పెంపకం 50 ఎకరాల్లో, కాలువ గట్లు, చెరువు గట్లపై అవసరమైన మొక్కలు పెంచనున్నట్లు తెలిపారు. అదనపు సంచాలకులు గుంట్రెడ్డి శ్రీహరినాయుడు, ఎంపీడీవో పి.సూర్యనారాయణ, ఏపీవో ఎం.గౌరీనాథ్ పాల్గొన్నారు.

ఐఎఫ్ఎస్ అధికారుల పర్యటన

పార్వతీపురం ఆంధ్రజ్యోతి: పార్వతీపురం మండలంలోని గుడారివలసలో ఇద్దరు ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్)కు చెందిన అధికారులు తమ మిడ్ కెరీర్ ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పర్యటించారు. కొలంబోలోని భారత డిప్యూటీ హైకమిషనర్ డాక్టర్ సత్యంజల్ పాండే, 2008 బ్యాచ్‌కు చెందిన ఎంఈఏ డైరెక్టర్ వీఎస్‌డీఎల్ సురేంద్ర వీడీవీకేల లబ్ధిదారులు, అభిలాష ట్రైబరీల వినియోగదారులతో మాట్లాడారు. తొలుత గ్రామంలో అధికారులకు సంప్రదాయ స్వాగతం పలికారు. అంతకుముందు వారు కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, పార్వతీపురం ఐటీడీఏ పీవో సి.విష్ణుచరణ్‌తో మాట్లాడారు. జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను కలెక్టర్, అభిలాష లైబ్రరీలు, ఇన్నోవేటివ్ హబ్, జన్మాన్, వన్‌ధన్‌వికాస్ కేంద్రాలపై హై స్కూల్ హై గ్రేడ్ గురించి విష్ణుచరణ్ విపులంగా వివరించారు. డీఆర్వో జి.కేశవనాయుడు, ఆర్డీవో కె.హేమలత, ఏపీవో, ఐటీడీఏ మురళీధర్, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీరరాజు, జీసీసీ డీఎం వి.మహేంద్రకుమార్, డీఆర్‌డీఏ పీడీ వై.సత్యంనాయుడు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తిచేయాలి

రాజాం: చీపురుపల్లి నియోజకవర్గంలో నిర్మాణ రంగంలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాజాం క్యాంపు కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం నిర్మాణ రంగంలో ఉన్న 1332 గృహ నిర్మాణాలను పూర్తిచేసి కొత్త ఇళ్ల మంజూరుకు డిశంబర్‌లో ఆదేశాలు జారీ చేయాలన్నారు. హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డీఈ బీవీ రమణరాజు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయండి

● చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు



చీపురుపల్లి: అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే కళావెంకటరావు

చీపురుపల్లి: అసంపూర్తిగా ఉన్న పక్కా గృహ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు ఆదేశించారు. మంగళవారం రాజాంలో గృహ నిర్మాణం, ఆర్‌ఈసీఎస్ తదితర శాఖలపై సమీక్షించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నియోజక వర్గంలో ప్రస్తుతం 1332గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని, తొలుత వీటిని పూర్తిచేయాలని, అనంతరం నూతన గృహాల మంజూరు ప్రక్రియను డిసెంబరులో ప్రారంభించాలని కోరారు. అర్హులందరికీ పక్కాగృహాలు మంజూరు చేయాలని, గృహ నిర్మాణాల విషయంలో అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం ఆర్‌ఈసీఎస్ కార్యకలాపాలపై సంస్థ ఎండీ పిల్లి రమేష్‌తో చర్చించారు. సమావేశంలో హౌసింగ్‌పీడీ శ్రీనివాస్, చీపురుపల్లి డీఈ రమణరాజు పాల్గొన్నారు.

దళితుల అభ్యున్నతికి కృషి చేయాలి

గరివిడి: దళితుల అభ్యున్నతికి కృషిచేయాలని చీపురుపల్లి నియోజకవర్గ దళిత విభాగం కమిటీ సభ్యులుకోరారు.ఈ మేరకు ఎమ్మెల్యే కళా వెంకటరావును రాజాంలో కలిశారు. కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ దళిత విభాగం అధ్యక్షులు పెం దుర్తి సింహాచలం, ప్రధాన కార్యదర్శి చీడి రామకృష్ణ, సోషల్ మీడియాతో కోఆర్డినేటర్ రేగిడి శివ, ఉపాధ్యక్షులు బోడసింగి అప్పలరాజు పాల్గొన్నారు.

మైనింగ్ అక్రమాలపై నిఘా

● కలెక్టర్ ఆదేశాలతో దాడులు ప్రారంభించిన తహసీల్దార్



చంపావతి నదికి సమీపంలో ఇసుక బళ్లను పట్టుకున్న తహసీల్దార్ ధర్మరాజు

నెల్లిమర్ల: మైనింగ్ అక్రమాలపై ఉక్కుపాదం మోపేందుకు రెవెన్యూ అధికారులు రంగం సిద్ధం చేశారు. ఇన్నాళ్లు ఈ విషయంలో ఉదాసీనంగా వ్యవహరించిన అధికారులు తాజాగా పరుగులు తీస్తున్నారు. మైనింగ్ అక్రమాలు జరిగితే ఆయా తహసీల్దార్‌లే బాధ్యత వహించాలని కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్పష్టం చేయడంతో తహసీల్దార్‌లు, కింది స్థాయి రెవెన్యూ సిబ్బంది అప్రమత్తమయ్యారు. నెల్లిమర్ల తహసీల్దార్ డి.ధర్మరాజు యుద్ధప్రాతిపదికన వీఆర్‌ఓలను అప్రమత్తం చేశారు. అనుమతులు లేకుండా నదుల నుంచి ఇసుకను తరలించినా, గ్రామాల్లో ఉన్న కొండల నుంచి కంకరను ఎత్తుకెళ్తున్నా వెంటనే నిరోధించాలని, ఎక్కడైనా అక్రమ రవాణా జరిగితే వెంటనే చర్యలు చేపట్టడంతో పాటు వాహనాలను సీజ్ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు మండలంలోని వీఆర్‌ఓలు అందరూ ఆయా గ్రామాల్లోని ఇసుక రవాణాదారులు, కంకర క్వారీ తవ్వుతున్న వారిని మౌఖికంగా హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. కాగా నెల్లిమర్ల తహసీల్దార్ డి.ధర్మరాజు మంగళవారం ఇసుక అక్రమ రవాణాదారులపై దాడులకు దిగారు. చంపావతి పరీవాహక ప్రాంతమైన నెల్లిమర్ల, కుదిపి, సారిపల్లి ప్రాంతాల్లో పర్యటించారు. సారిపల్లికి సమీపంలో చంపావతి నదిలో ఉన్న ఇసుక గుట్టలను గుర్తించారు. అలాగే ఇసుక అక్రమ రవాణాకు సిద్ధంగా ఉన్న సుమారు 13 ఎడ్ల (టైర్) బండ్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని నెల్లిమర్ల పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

గ్రావెల్ తరలిస్తున్న ఐదు లారీలు సీజ్



రెవెన్యూ అధికారులు పట్టుకున్న లారీలు

బొండపల్లి: మండలంలోని ఒంపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని కొండపోరంబోకు కొండ నుంచి అనుమతి లేకుండా గ్రావెల్‌ను తరలిస్తున్న ఐదు లారీలతోపాటు రెండు యంత్రాలను రెవెన్యూ అధికారులు మంగళవారం సీజ్‌చేశారు. గ్రీన్‌ఫీల్డ్ జాతీయరహదారి నిర్మాణానికి అనుమతి లేకుండా పదెకరాల విస్తీర్ణంలో గల కొండపోరంబోకు నుంచి గ్రావెల్‌ను కొద్ది రోజులుగా అక్రమంగా తరలిస్తున్నట్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందింది. దీంతో ఆర్‌ఐ సతీష్‌తోపాటు సర్వేయర్, వీఆర్వో, సిబ్బందితో ఆ ప్రాంతాన్ని పరిశీలించి గ్రావెల్ తరలిస్తుండగా లారీలు, యంత్రాలను పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలించి సీజ్ చేశారు. భూగర్భ గనులశాఖ ఏడీఏకు అక్రమ రవాణా విషయంపై నివేదిక అందజేసి చర్యలు తీసుకోనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

వ్యాధులపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న బాబూవిశ్వేశ్వరరావు

నెల్లిమర్ల: మలేరియా జ్వరం, డెంగీ తదితర వ్యాధులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అర్బన్ మలేరియా అధికారి సురేష్ కోరారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పలు వ్యాధుల లక్షణాలు, సంక్రమించడానికి కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా అధికారి సురేష్, ఆరోగ్య సహాయకుడు ఆరిపాక బాబూవిశ్వేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మలేరియా యూనిట్ సిబ్బంది శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి.ఎం శారద, పిజికల్ డైరెక్టర్ జీఎం కిషోర్ తదితరులు పాల్గొన్నారు

మెనూ ప్రకారం భోజనం అందించాలి

● సీనియర్ సివిల్ న్యాయాధికారి విజయకల్యాణి



మాట్లాడుతున్న విజయకల్యాణి

గుర్ల: వసతి గృహాల్లో మెనూ ప్రకారం ఆహారం అందించాలని సదస్సులో సీనియర్ సివిల్ న్యాయాధికారి కె.విజయకల్యాణి కోరారు. మంగళవారం స్థానిక కస్తూర్బా గురుకుల పాఠశాలలో ఆహారం, వసతి, పారిశుధ్యం, స్టోర్ రూం, తరగతి గదులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెల్‌ఫోను బానిసకావొద్దని, సాంకేతిక పరిజ్ఞానాన్ని జ్ఞానసముపార్జన కోసం వినియోగించాలని కోరారు. అనంతరం విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ఎస్.భాస్కరరావు, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కేవీ రమణ, ఎంపీడీవో బి.వెంకటరమణ, డీటీ ఆర్.శంకరరావు, ఎంఈవోలు భానుప్రకాష్, ఎం.శ్రీనివాసరావు, సర్వశిక్ష గర్ల్‌చైల్డ్ డవలప్‌మెంట్ ఆఫీసర్ పి.మాలతి, వైద్యాధికారి శ్రీధర్, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ తారకేశ్వరరావు, ప్రిన్సిపాల్ డి.జానకి పాల్గొన్నారు.

బడ్డుకొండ ఆలోచన ధోరణి మారాలి

భోగాపురం: మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ ధోరణి మారకపోతే అక్రమాలు బయటపెడతామని జనసేన నాయకుడు కాకర్లపూడి శ్రీనివాసరాజు తెలిపారు. మంగళవారం భోగాపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకంనాగ మాదవి సమస్యలు గురించి క్షుణ్ణంగా తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా నిరంతరం శ్రమిస్తుంటే ఆమె గురించి, బడ్డుకొండ తప్పుడు మాట్లాడుతున్నా రన్నారు. ఆయన ప్రవర్తన, ఆగడాలు భరించలేక ప్రజలు బుద్ధిచెప్పినా తీరుమా రడం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు గుండపు సూర్యారావు, పల్లంట్ల జగదీష్, పల్లరాం బాబు, బొల్లుత్రినాథ్, గుండపునాజీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాకర్లపూడి శ్రీనివాసరాజు

పల్లెకు చేరని ప్రగతి రథచక్రాలు

● కానరాని గ్రామీణ సర్వీసులు ● ప్రైవేటు వాహనాలే దిక్కు
● రాయితీ పాసులు ఉన్నా విద్యార్థులకు అగచాట్లు
● ఇదీ ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్టీసీ సేవల పరిస్థితి



రాజాంలో పాత కాంప్లెక్స్‌లో మూతపడిన షాపులు

రాజాం: జిల్లాలో ఆర్టీసీ సేవలు వైసీపీ పాలనలో నిర్వీర్యమయ్యాయి. పల్లెలకు ప్రగతి రథచక్రాలు దూరమయ్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీ సర్వీసులు లేకపోవడంతో ప్రైవేటు వాహనాలపై ప్రజలు ఆధారపడాల్సి వచ్చింది. విద్యాసంస్థల్లో చదువుకునే విద్యార్థులకు రాయితీ పాసులు ఉన్నా బస్సులు సక్రమంగా తిరగకపోవడంతో అగచాట్లు పడేవారు.

ఇదీ పరిస్థితి..

ఉమ్మడి జిల్లాలో విజయనగరం, ఎస్.కోట, సాలూరు, పార్వతీపు రం, పాలకొండలో ఆర్టిసి డిపోల పరిధిలో 480 బస్సులు ఉన్నాయి. మరో 100 వరకు అద్దె బస్సులు నడుస్తున్నాయి. వీటిలో చాలా బస్సు లు కాలం చెల్లినవి కావడంతో తరచూ మొరాయిస్తున్నాయి. జిల్లాలో అన్ని డిపోల పరిధిలో బస్సులు లక్షా 76 వేల కిలోమీటర్ల మేర తిరుగు తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 78 శాతం ఆక్యుపెన్సీతో రోజుకు సగటున రూ.51 లక్షల ఆదాయం సమకూరుతున్నట్టు ఆర్టీసీ వర్గాలు చెబుతున్నాయి. జిల్లాలోని ఐదు డిపోల్లో ఎక్కువగా ఎక్స్‌ప్రెస్ బస్సులే ఉన్నాయి. దీంతో ఆర్డినరీ బస్సులు సరిపడాలేకపోవడంతో విద్యార్థుల రాయితీ, మంత్లీ, సీజనల్ పాసులు తీసుకున్న వారంతా ఇబ్బందిపడే వారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ ఆర్టీసీని నిర్లక్ష్యం చేసింది. రోడ్లు అధ్వానంగా ఉండడం తదితర కారణాల వల్ల గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ సేవలు సక్రమంగా అందక అధిక చార్జీలు చెల్లించి ప్రైవేటు వాహనాలు ఆశ్రయించాల్సివచ్చేది. ఆర్టీసీ సేవలు పట్టణాలు, మండల కేంద్రాలకే పరిమితమతమయ్యాయి. వైసీపీ హయాంలో లింకు రోడ్లు సైతం మరమ్మతులకు నోచుకోకపోవడంతో ఆ సంస్థ బస్సులు నడిపేందుకు ముందుకు వచ్చేదికాదు.

అటకెక్కుతున్న ఆర్టీసీ డిపో ఏర్పాటు..

రాజాం పట్టణంలో కొత్తగా ఆర్టీసీ డిపో ఏర్పాటు అటకెక్కి పోయింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త డిపో ఏర్పాటుపై హడావుడి చేసింది. గత కలెక్టర్ చొరవతో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మునిసిపాలిటీకి చెందిన 1.30 ఎకరాలను సేకరించారు. సమీపంలో ఆక్రమణల పేరిట చిరు వ్యాపారులను సైతం ఖాళీ చేయించారు. అయితే ఏళ్లు గడుస్తున్నా డిపో ఏర్పాటుపై ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయలేదు. దీంతో ఇక్కడ వారికి ఎదురు చూపులే మిగిలిపోయాయి. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల పరిధిలో పది మండలాలకు రాజాం ప్రధాన కేంద్రంగా ఉంది. అయితే తగినన్న ఆర్టీసీ బస్సుల సౌకర్యం లేకపోవడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు ఆటోలు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సివస్తోంది.ఈ నేపథ్యంలో ప్రైవేటు ఆపరేటర్లు అధిక మొత్తంలో చార్జీలు వసూలు చేస్తున్నారు. ఆర్టీసీ బస్సు టిక్కెట్ రూ.20 ఉంటే ప్రైవేటు ఆపరేటర్లు రూ.50 వరకూ వసూలు చేస్తున్నారు. కనీసం కూటమి ప్రభుత్వంలోనైనా రాజాం ఆర్టీసీ డిపోకు మోక్షం కలుగుతుందని స్థానికులు ఎదురుచూస్తున్నారు.

ఆటోస్టాండ్‌గా ఆర్టీసీ కాంప్లెక్స్..

రాజాంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిరుపయోగంగా మారింది. గతంలో వందలాది వాహనాలు తిరగడం వల్ల నిత్యం రద్దీగా ఉండేది. ప్రస్తుతం పాత కాంప్లెక్స్‌లోకి ఆర్టీసీ బస్సులు రాకపోవడంతో ఆటో స్టాండ్‌గా మారింది. పురపాలక సంఘం అధికారులు ఆర్టీసీ కాంప్లెక్స్‌ను పక్కన ఉన్న మరోస్థలంలోకి మార్చిన విషయం విదితమే. ఆ తర్వాత ఈ స్థలం విషయంపై పూర్తిగా పురపాలక సంఘం అధికారులు నిర్లక్ష్యం చూపడంతో అందులోని ఉన్న 22 షాపులు మూతపడ్డాయి. ప్రయాణికులంతా కొత్త కాంప్లెక్స్‌లోకి వెళ్తుండడం, పాత కాంప్లెక్స్‌లోకి ఎవరూ అడుగుపెట్టక పోవడం, అడ్డంగా గోడ కట్టడం వెరసి షాపులను అద్దెలకు తీసుకు వారంతా ఖాళీ చేసి వెళ్లిపోయారు. దీంతో పాతకాంప్లెక్స్ బోసిపోతోంది. దీనికితోడు కనీసం పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో పాత కాంప్లెక్స్ పరిసరాల్లో దుర్వాసన వెలువడుతోందని పలువురు వాపోతున్నారు. పురపాలక సంఘం అధికారులు చర్యలు తీసుకొని పాత, కొత్త కాంప్లెక్స్‌కు మధ్యలో ఉన్న గోడను తొలగిస్తే తప్ప షాపులు తెరచే అవకాశం ఉండదని పలువురు చెబుతున్నారు.

ప్రతిరోజూ పారిశుధ్య పనుల నిర్వహణ

ఆర్టీసీ కాంప్లెక్స్‌కు పక్కన ఉన్న స్థలం ఇవ్వడం వల్ల పాత కాంప్లెక్స్‌లోని షాపులు మొత్తం మూతపడ్డాయని రాజాం మునిసిపా లిటీ కమిషనర్ జె.రామప్పలనాయుడు తెలిపారు. ప్రయాణికులు పాత కాంప్లెక్స్‌లోకి అడుగు పెట్టడానికి అవకాశం లేకపోవడంతో షాపులన్నీ ఖాళీ చేసి వెళ్లిపోయారని చెప్పారు. ఈ విషయంపై ఏమి చేయాలనని ఆలోచిస్తున్నామని తెలిపారు. ప్రతి రోజూ పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ప్రస్తుతం ఆటోలు, వ్యాన్లకు స్టాండ్‌గా వినియోగిస్తున్నట్లు తెలిపారు.

రోడ్డెక్కిన రైతులు

● న్యాయం చేయాలని హైవే పనులను అడ్డుకున్న అన్నదాతలు



రహదారి పనులను అడ్డుకొని నిరసన తెలుపుతున్న బాధిత రైతులు

మెంటాడ: మెంటాడ గ్రామ పొలిమేరను ఆనుకొని సాగుతున్న జాతీయ రహదారి నిర్మాణానికి భూములిచ్చిన పాపానికి ఏళ్ల తరబడి ఇక్కట్లకు గురవుతున్న రైతులు మంగళవారం హైవే అథారిటీ తీరుపై నిరసనగా మరోసారి రోడ్డెక్కారు. సమస్యలు పరిష్కరించకపోతే హైవే పనులను ముందుకు సాగనిచ్చేది లేదంటూ ఆందోళనకు దిగారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించకపోగా, కొత్తవి సృష్టిస్తూ తమ బతుకులతో ఆడుకుంటున్నారని నినాదాలతో హోరెత్తించారు వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టారు. మెంటాడ గ్రామాన్ని ఆనుకొని హైవే రహదారి నిర్మాణ పనుల కు సుమారు 200 మంది రైతులు 250 ఎకరాల సాగుభూములు ఇచ్చారు. వీరిలో ఇప్పటివరకు సుమారు 30 మంది రైతులకు పరిహారం అందలేదు. దీనిపై బాధిత రైతాంగం పలుమార్లు ఆందోళనకు దిగినా ఫలితం లేకపోతోంది. అలాగే అగ్రిమెంట్ తర్వాత రైతుల డిమాండ్ పై 30 శాతం అదనంగా ఇస్తామన్న హామీకీ దిక్కులేదు. ఇదిలా ఉండగా హైవే పనుల కారణంగా బాధిత రైతులకు కొత్త ఇక్కట్లు తెరపైకి వచ్చాయి. రహదారి ఆనుకొని మిగిలిన 400 ఎకరాలకు సాగునీరు అందడం లేదు. జగలిబంద, నడిజోరు, పసలమ్మ పొలం, బంగారమ్మ తోట ప్రాంతాల్లోని చెరువుల్లోకి సాగునీరు వెళ్లే మార్గం మూసుకుపోయింది. దీనికితోడు, హైవే పనుల్లో భాగంగా తవ్విన కాలువల వల్ల కూడా సమస్యలు రెట్టింపు అవుతున్నాయి. ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న వేళ చెరువుల్లోకి నీరు వెళ్లే దారిలేక, నడకదారి కూడా లేక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనివల్ల తామంతా సాగుకు దూరమై నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 400 ఎకరాల ఆయకట్టుకు ముప్పు ఏర్పడుతుందని వాపోతున్నారు. ఈ సమస్య పరిష్కారానికి హైవే వర్గాలను సంప్రదిస్తే, స్పందన లేకపోవడంతో ఆందోళన తప్పలేదని రైతులు చెబుతున్నారు.

నేటి నుంచి సాగర్‌కవచ్: మెరైన్ సీఐ



పోలీసులకు సాగర్‌కవచ్‌పై సూచనలు చేస్తున్న వైకుంఠరావు

భోగాపురం: భోగాపురం, పూసపాటిరేగ మండలాల్లో గల తీర ప్రాంత గ్రామాల వెంబడి సముద్రంతోపాటు సముద్రం నుంచి జాతీయరహదారికి చేరే మార్గాలపై ప్రత్యేక దృష్టితో నిఘా ఉంచాలని మెరైన్ సీఐ కె.వైకుంఠరావు తెలిపారు. సాగర్ కవచ్ మాక్‌డ్రిల్ బుధవారం వేకువ జాము నుంచి 12వ తేదీ వేకువ జాము వరకు నిర్వహిస్తామని చెప్పారు. మంగళవారం భోగాపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో సముద్రం, హైవేకు వచ్చే మార్గాలపై కోస్టల్ మెరైన్ ఎక్సర్‌సైజ్ (సాగర్ కవచ్) కార్యక్రమం నిర్వహించేందుకు పోలీసులకు సూచనలుచేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సముద్రతీరం వెంబడి జాతీయరహదారి వచ్చే మార్గాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. గతంలో సముద్రమార్గంలో ఉగ్రవాదులు దేశంలోకి చొరబడి ముంబైలో దాడిచేసి ఎంతో నష్టాన్ని మిగిల్చారన్నారు. మళ్లీ అలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు ఆ సంఘటన దృష్టిలో ఉంచుకొని సముద్రమార్గాన ఉగ్రవాదులు వస్తే ప్రత్యేక నిఘా ఉంచి వారిని గుర్తించి ఎదురించి ఏవిధంగా పట్టుకోవాలో అవగాహన కల్పించేందుకు ప్రతిఏటా సాగర్ కవచ్ మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. మాక్‌డ్రిల్‌లో భాగంగా భోగాపురం మండలం దిబ్బలపాలెం నుంచి పూసపాటిరేగ మండలం చింతపల్లి వరకు ప్రత్యేక నిఘా ఉంచి సముద్రంపై నుంచి గుర్తు తెలియనివారు, అనుమానితులు ఎవరొచ్చినా వారిని విచారించి తనిఖీలు నిర్వహించి పట్టుకోవాలన్నారు. తనిఖీలు నిర్వహించే సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. సముద్ర మార్గం నుంచి జాతీయరహదారిని, ప్రధాన రహదారులను కలిసే అన్ని మార్గాల్లో పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాల న్నారు.ఈకార్యక్రమానికి 197 మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారని తెలిపారు.

బీజేపీ బలోపేతానికి కృషి

జామి: గ్రామస్థాయి నుంచి బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పార్టీ మండలాధ్యక్షురాలు రాయవరపు ఆదిలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాజమండ్రిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశంలో తమకు చేసిన సూచనలు వివరించారు.

తెలుగు మీడియంలో బోధించాలి

జామి: జామిలో ఏర్పాటుచేసిన జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగు మీడియంలో బోధించేలా చూడాలని మాజీ జడ్‌పీటీసీ సభ్యుడు బండారు పెదబాబు కోరారు. ఈమేరకు మంగళవారం ఎమ్మెల్యే లలితకుమారిని కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించే ఏర్పాట్లుచేయాలని కోరారు. అరుగురు అధ్యాపకులను నియమించేందుకు కృషిచేసిన ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.

ఐఏఎస్‌లను రీకాల్ చేయాలి

విజయనగరం దాసన్నపేట: చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం రాగానిపల్లెలో రూ.100 కోట్ల విలువైన 987 ఎకరాల భూమిని ఒక్క ఉత్తర్వుతో కొట్టేసిన పెద్దలకు పల్లకి మోసిన ఐఏఎస్, రెవెన్యూ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రీకాల్ చేయాలని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ డిమాండ్ చేశారు. మంగళవారం విజయనగరంలో విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో కొందరు ఐఏఎస్‌లు, రెవెన్యూ అధికారులు పెద్ద నాయకుల అండ చూసుకుని రెచ్చిపోయారని, రాష్ట్ర వ్యాప్తంగా వివాదాస్పద భూములు అప్పగించేందుకు తెగ ఉత్సాహం చూపించారన్నారు. ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరారు.

తోటపల్లి నీరు అందుబాటులోకి తీసుకురండి

రేగిడి: కాగితాపల్లి-పెద్దశిర్లాంవద్ద ఉన్న తోటపల్లి బ్రాంచ్ కాలువను పెద్దశిర్లాం గ్రామానికి విస్తరించాలని స్థానిక రైతులు అధికారులను కోరుతున్నారు. దాదాపు 150 మీటర్లు తవ్వితే 300 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని అంటున్నారు. ఇటీవల ఈ సమస్యను ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ దృష్టికి తీసుకెళ్లారు. తాజాగా మంగళవారం దీని విస్తరణకు అవసరమైన స్థలాన్ని మాజీ సర్పంచ్ పాలవలస రామచంద్రినాయుడుతో పాటు రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తోటపల్లిని తమ గ్రామానికి విస్తరిస్తే 300 ఎకరాలకు ప్రయోజనం ఉంటుందని రైతులు కోట్ల లక్ష్మీనారాయణ, సంచాన సన్యాసినాయుడు, పాలవలస సింహాద్రినాయుడు, వి.నాగభూషణరావు తదితరులు కోరారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

రేగిడి: ఉపాధ్యాయులు నాణ్యమైన బోధన అందించి, పిల్లల్లో అభ్యసనా సామర్థ్యాలు పెంపొందింపజేయాలని ఎంఈఓ వర్రప్రసాదరావు ఉపాధ్యాయులకు దిశా నిర్దేశంచేశారు. అంబఖండి కాలనీ పాఠశాలను మంగళవారం ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు ఇటీవల పంపిణీ చేసిన స్కూల్ కిట్ల వినియోగంపై ఆరా తీశారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని.. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని హెచ్‌ఎం నాగభూషణరావుకు సూచించారు.

రోటరీ సేవలు అభినందనీయం

విజయనగరం దాసన్నపేట: జిల్లాలో రోటరీక్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే ఆదితి గజపతిరాజు అన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షురాలు డాక్టరు కృష్ణకాంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోటరీ సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం నూతన అధ్యక్షులుగా జి.వినోద్‌కుమార్, జిల్లా గవర్నర్‌గా ఎం.వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు.

కలెక్టర్‌ను కలిసిన ప్రజా సంఘాల నాయకులు

విజయనగరం దాసన్నపేట: కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను జిల్లాలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు మంగళవారం ఆయన కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా ప్రజావిజయం పుస్తకంతో పాటు, దళిత హక్కుల పోరాట సమితి డైరీని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోక రమేష్‌బాబు, షణ్ముఖరావు, సంతోష్, కృష్ణ, టీవీ దుర్గారావు, పప్పు విశ్వనాథం, పాల్గొన్నారు.

ఆ జీవోలను రద్దు చేయండి

రామభద్రపురం: పాఠశాల విద్యను అస్తవ్యస్తం చేస్తున్న జీవోలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రద్దుచేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జేసీ రాజు, జిల్లా గౌరవాధ్యక్షులు బంకురు జోగినాయుడులు డిమాండ్‌చేశారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో మంగళవారం వారు విలే కరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేసిన 84, 85, 117 జీవోలను తక్షణమే రద్దు చేయాలని కోరారు. అలాగే 2017లో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన 29, 42 జీవోలను పునరుద్ధరించి విద్యావ్యవస్థను పరిరక్షించాలన్నారు.

హైరిస్క్ గర్భిణుల గుర్తింపు

కొత్తవలస: ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కింద వియ్యంపేట పీహెచ్‌సీ పరిధిలో గల 59 మంది గర్భిణులకు వైద్యాధికారి గోపాలకృష్ణ వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 26 మంది హైరిస్కు కేటగిరిలో ఉన్నట్టు గుర్తించి తగు జాగ్రత్తలను వివరించారు. ప్రతి గర్భిణికి బీపీ, షుగర్, హెచ్‌బీ, మూత్ర, హెచ్‌ఐవీ, హెచ్‌బీఎస్‌ఏ పరీక్షలను నిర్వహించారు. ఉచితంగా కాల్షియం, బి.కాంప్లెక్సు, ఐరన్, ఫోలిక్ మాత్రలను ఇచ్చారు.కార్యక్రమంలో సిబ్బంది, జగదాంబ, పద్మావతి, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఇసుక స్టాక్ పాయింట్ తనిఖీ

కొత్తవలస: కొత్తవలస పంచాయతీ అర్దానపాలెం మోడల్ స్కూల్ సమీపంలో ఉన్న ఉచిత ఇసుక పంపిణీ స్టాక్ పాయింట్‌ను మంగళవారం సాయంత్రం కొత్తవలస ఎస్‌ఈబీ సీఐ కె.ఇందిరాదేవి తనిఖీ చేశారు. తమ సిబ్బందితో వెళ్లిన సీఐ ఇసుక ఏవిధంగా పంపిణీ చేస్తున్నారు? బిల్లులు, లబ్ధిదారు ఇసుక ఏవిధంగా తీసుకెళుతున్నారనే విషయాలను అడిగారు. ఇప్పటివరకు ఎన్ని టన్నుల ఇసుకను లబ్ధిదారులకు సరఫరా చేశారనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.

35 మద్యం సీసాలు స్వాధీనం

మెంటాడ: ఆంద్ర గ్రామానికి చెందిన ఓ మహిళ మద్యం విక్రయిస్తుండగా మంగళవారం ఎస్‌ఐ బి.దేవి పట్టుకున్నారు.ఆమె వద్ద నుంచి 35 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

కమాండో గోవిందరావుకు నివాళి

గరివిడి: గరివిడిటీచర్స్‌కాలనీకి చెందిన పీఎఫ్ కమాండో కె.గోవిందరావుకు బెటాలియన్ సిబ్బంది నివాళులర్పించారు. ఈమేరకు 2007 జూలైలో చత్తీస్‌ఘడ్‌లోని దంతేవాడ జిల్లాలో నక్సల్స్ జరిపిన దాడిలో గోవిందరావు మృతిచెందిన విషయం విదితమే. ఈసంఘటన జరిగి 18 ఏళ్లుకావడంతో సంఘటనలో అమరులైన వారిని స్మరించడానికి సీఆర్పీఎఫ్ డీజీ ఆదేశించారు. దీంతో వారి బెటాలియన్ పీఎఫ్ ఏఎస్‌ఐ గంగిరెడ్డి, గరివిడి ఎస్‌ఐ ఎల్.దామోదరావు, ఏఎస్‌ఐలు రమణ, హరి, కానిస్టేబుల్ ఎల్.పైడితల్లి,యు.ఆనంద్‌లు గోవిందరావు భార్య సుజాత, అతని పిల్లలను కలిశారు. వారి బాగోగులు తెలుసుకుని వారికి ఎటు వంటి సమస్యలున్నా తెలియపరచాలని డీజీ ఆదేశం మేరకు కలిశారు. కార్యక్రమంలో ఎస్.త్రినాథ్, వైఎస్ అప్పలనాయుడు, మూర్తి, శ్రీదేవి పాల్గొన్నారు.

40 మంది గర్భిణులకు రక్తపరీక్షలు

దత్తిరాజేరు: కోరపుకొత్తవలస పీహెచ్‌సీలో వైద్యులు పి.స్రవంతి, కె.రఘులు మంగళవారం 40 మంది గర్భిణులకు తనిఖీలు, రక్తపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు కె.రత్నమ్మ, ఆర్.శ్రీనివా సరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత ఇసుక విధానం ఆనందదాయకం

గజపతినగరం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఉచిత ఇసుక విధానాన్ని ప్రకటించంతో లక్షలాది భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు ఆనందిస్తున్నాయని గంట్యాడ మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు అన్నారు. మంగళవారం గజపతినగరంలో విలేకరులతో మాట్లాడుతూ గృహనిర్మాణ లబ్ధిదారుల సొంత ఇంటి కల నెరవేరే విధంగా చంద్రబాబు ఉచిత ఇసుకవిధానాన్ని తీసుకువచ్చారని చెప్పారు. వైసీపీహయాంలో ఇసుక కొరత వల్ల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి లేక ఆర్థిక ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పి.వి.వి.గోపాలరాజు, మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి, మాజీ జెడ్పీటీసీ మక్కువ శ్రీధర్, గంట్యాడ, దత్తిరాజేరు, బొండపల్లి, జామి మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కరనాయుడు, చప్పా చంద్రశేఖర్, కోరాడ కృష్ణ, పి.స్వామినాయుడు, మిత్తిరెడ్డి రమణ పాల్గొన్నారు.